# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 3 | ఫిబ్రవరి, 2023 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-6 | కీర్తి కిరీటాలు |
| 6 | బహిరంగ వేదిక |
| 7 | సంపాదకీయం |
| 7 | ముఖాముఖీ |
| 8-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | తెలంగాణ |
| 11-13 | ఆంధ్ర ప్రదేశ్ |
| 14 | ఛత్తీస్ గఢ్ |
| 15 | ఏ ఐ పి ఎస్ కే ఏ |
| 16 | ఇతర రాష్ట్రాలు |
| 17 | కలం స్నేహితులు |
| 18 | వివాహ వేదిక |
| 19 | ప్రతిభాస్థలి |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | సౌందర్యమస్తు |
| 22 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక పేజీ |


## గతం గుర్తుకొస్తుంది

గతం గుర్తుకొస్తుంటే అనిపిస్తుంది,
ఆ రోజులు యెంత బాగుండేవని,
లాంతర్ల వెలుగులో చదువులు,
విసన కర్రలతో తగిలీ తగలని గాలి,
తాపేళ్లకు మాటులు, గడియారాలకు,
రిపేర్ చేయించు కొని, వాడుకొనే రోజులు,
"కృష్ణవేణి" సిరాతో రాసుకున్న నోట్సులు,
పెద్ద కుటుంబాలు, ఇరుకైన ఇల్లు,
నల్లులతో నిండిన నులక మంచాలు,
అయినా నిద్రకు ఆటంకం లేని రోజులు,
వీధిలో కొళాయిల వద్ద తగువులు,
చాలీచాలని జీతాలు, నిజాయితీ జీవితం.
మనుషుల్లో మమతలు, కుటుంబ ప్రేమలు,
అమ్మ లాలన, నాన్న పాలన, పిన్ని బాబాయి,
మేనత్త, మేనమామ, తాత అమ్మమ్మల,
ప్రేమల నడుమ సాగే అందమైన జీవితం,
"సిలోన్" రేడియో స్టేషన్లో వినీ వినిపించని,
సాయంత్రం "తెలుంగు పాడల్" కార్యక్రమం,
వచ్చీరాని తెలుగులో సంభాషిస్తున్న,
అలనాటి సిలోన్ రేడియో విఖ్యాత,
వ్యాఖ్యాత శ్రీమతి పొన్నుదురై,
ఆ పాటలు వినడానికి తెలుగింటి,
ఆడపడుచుల హడావిడి,
అలనాటి పౌరాణిక కుటుంబ గాథా
చిత్రాలు, పాటలు ఎన్నో కాలాలపాటు,
ఆనందాన్ని పంచుతూనే ఉంటాయి.

దుంపల బడుల్లో చదువులు,
అధ్యాపకులంటే భయంతో కూడిన గౌరవం,
ఏంతో ధనవంతులైతే ఫిలిప్స్ సైకిళ్లు,
పెళ్లి కొడుకు కట్నం నూట పదహార్లు,
పప్పు, అన్నం, రెండు కూరలతో
సరిపెట్టుకున్న పెళ్లి భోజనాల తంతు,
ఆడపడుచుల ముస్తాబుకు "పాండ్స్ పౌడరు"
పురుషులకు ముస్తాబుకు "హిమాలయన్ స్నో, "
అమ్మాయి "పెద్ద బాలశిక్ష " పూర్తి చేస్తే చాలు,
ఆ రోజుల్లో ఏం. ఏ డిగ్రీ తో సమానం.
అబ్బాయి ఆంధ్రా మెట్రిక్, తప్పినా పరవాలేదు,
ఆ రోజుల్లో చదువు లేకపోయినా పరవా లేదు,
చిన్న వయసులోనే దగ్గర సంబంధాలతో,
పెళ్లిళ్లు, సంవత్సరానికే పిల్లలు, సరదాలు,
పెళ్లిళ్లంటే కుటుంబాలతో సహా ఊర్లకు పయనం,
నెల రోజుల పాటు అందరు బంధువులతో,
కలసి మెలిసి సరదాగా జరుపుకునే పండగ,
సీదా సాదాగా సాగిపోయే నూరేళ్ళ జీవితం,
ఆ రోజులు యెంత బాగుండేవి.
పెద్దలంటే గౌరవం, వరుసలతో సంభోదననలు,
కుటుంబ సంప్రదాయాలు పాటించే రోజులవి,
ఆత్మీయతలు, అనురాగాలు, అభిమానులతో,
చక్కని అనుబంధాలతో నడిచే కుటుంబాలవి.
ఆరోగ్యవంతమైన కల్తీ లేని ఆహారం,
అందుకే ఆ రోజులు మరపురానివి, మరువలేనివి.

*- వాడాడ ఉమామహేశ్వర్ రావు, ఖరగపూర్*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీద్రైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## నిర్ణయించబడిన అఖిల భారత శిష్టకరణ సంఘం మొదటి EC సమావేశం

ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ 1వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం 2023 ఫిబ్రవరి 11 & 12 తేదీల్లో హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ni-msme)లో జరుగుతోంది. ఈ సమావేశానికి 15కి పైగా రాష్ట్రాల నుంచి ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు హాజరవుతారని ఐస్కా అధ్యక్షుడు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం లేఖతో తెలిపారు. ఈ సమావేశం AISKA యొక్క కార్యనిర్వాహక సభ్యుల కోసం ప్రత్యేకం. సభ్యులు జీవిత భాగస్వాములతో పాటు ఆహ్వానించబడ్డారు మరియు వేదిక యొక్క విశాలమైన క్యాంపస్‌లో అవసరమైన బస ఏర్పాట్లు కూడా చేసారు.



ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని వయసుల శిష్టకరణాల ప్రయోజనాల కోసం భవిష్యత్ వ్యూహాలను చర్చించడానికి మరియు రూపొందించడానికి బహుళ ప్యానెల్‌లతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం ద్వారా ఈ సమావేశం విభిన్నంగా ఉంటుందని శ్రీ కృష్ణారావు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఆర్థిక వనరులను బలోపేతం చేయడం, వ్యవస్థాపకత, మహిళా సాధికారత, సహకార బ్యాంకింగ్, ప్రత్యేకంగా చేయబడిన బిజినెస్ మోడల్స్, విద్యా మద్దతు మోడల్స్ మరియు OBC హోదా సాధనతో సహ ఇతర సమస్యలపై మొత్తం దృష్టి ఉంటుంది. అమలు చేయగల మరియు చర్య ఆధారిత నమూనాలను చర్చించడానికి మరియు అభివృద్ధి చేయడానికి AISKA మన కమ్యూనిటీకి చెందిన కొంతమంది నిపుణులను కూడా ఆహ్వానించింది. వాట్సాప్ గ్రూపుల్లో మీటింగ్‌కు అందరూ హాజరుకావచ్చుని వస్తున్న సందేశాలను తప్పుగా అర్థం చేసుకోవద్దు అని ప్రతి ఒక్క శిష్టకరణం కి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సేవలను వినియోగించుకుని ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.

### అఖిల భారత శిష్టకరణ వివాహ పరిచయ వేదిక

ఫిబ్రవరి 11, 12 2023 తేదిల లో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (NIMSME) హైదరాబాద్ లో నిర్వహించు అఖిల భారత శిష్టకరణ సంఘం జాతీయ శిష్ట కరణ సంఘ డెలిగేట్స్ సమావేశంలో, ఈ వివాహ పరిచయ వేదిక బంధువులకు, అవసరార్థం ఏర్పాటు చేస్తున్నాం.

మన బంధువులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మనవి.

దయచేసి శిష్టకరణ బందు మిత్రులు, సంఘసభ్యులు, కార్యవర్గ సభ్యులు అందరు భాగస్వామ్యులు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

అబ్బాయి/అమ్మాయి తల్లితండ్రులు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకొని తమ పిల్లల పెళ్లిళ్లు త్వరగా కుదుర్చుకోవాలి అని మనవి.

మీ అమ్మాయికి గాని, అబ్బాయికి గాని పెళ్లి చేయాలి అనుకున్నప్పుడు మీ పిల్లల పెళ్ళికి కావలసిన వివాహ సమాచారం క్రింద చూపించిన నెంబర్స్ కి పంపండి.

గమనిక: స్పాట్ రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది.

ఇట్లు

ఆల్ ఇండియా శిష్టకరణ వివాహ పరిచయ వేదిక

ఈ క్రింద నెంబర్స్ కి సంప్రదించండి:

1. బలివాడ హరిబాబు - 9494745837
2. డబ్బీరు పార్థసారథి - 9346926456
3. మంత్రి సంధ్య రాజ్ - 9826191065
4. దశమంతరావు అనురాధ - 9932851856

## దేవాలయ సేవ లో శిష్టకరణాలు

మన శిష్టకరణాలలో దైవభక్తి పరాయణులు, ఆధ్యాత్మిక సేవలో ఆసక్తిచూపిన వారెందరో ఉన్నారు. వారు స్వంతంగా భక్తజనులకోసం వివిధ దేవాలయాల నిర్మాణం చేపట్టడం జరిగింది. అటువంటివాటిలో నాకు తెలిసిన కొన్ని దేవాలయాల వివరాలిస్తున్నాను. మనవారు దర్శించుకోవచ్చును.

1) పార్వతీపురం మన్యంజిల్లాలో పార్వతీపురంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవాలయం.

2) అనకాపల్లి జిల్లా చోడవరంలో శ్రీశ్రీశ్రీ రామాలయం.

3) విశాఖపట్నంజిల్లా నడుపూరులో శ్రీశ్రీశ్రీ సంకటమోచన గణపతిదేవాలయం.

4) శ్రీకాకుళం పట్టణంలోని పి యన్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ సిద్ధిబుద్ధిగణపతి పంచాయతన దేవాలయం.

5) పాతశ్రీకాకుళంలోని శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం.

6) విజయనగరం జిల్లా మెంటాడలోని శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం.

7) గజపతినగరం పట్టణంలో శ్రీశ్రీశ్రీ షిర్డీసాయిబాబా వారి ఆలయం. ధర్మకర్త శ్రీ పాల్తేరు కేశవరావు గారు మరియు పాలకమండలి సభ్యులు శ్రీ పాల్తేరు మోహన్ గారు, శ్రీ బెహరా నాగభూషణరావు గారు, శ్రీ ఛత్రపాటి ప్రసాదరావుగారు, శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారు మరియు శ్రీ రేగ సురేష్ గారు.

అలాగే మన శిష్టకరణప్రముఖులు ధర్మకర్తలమండలి సభ్యులుగా ఉన్నవి:

1) శ్రీకాకుళంజిల్లా శ్రీశ్రీశ్రీ కూర్మనాధస్వామి ఆలయం.

2) కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ పురూహూతికా అమ్మవారి ఆలయం.

ఇవన్నీమనవారు కట్టించినవి లేదా ధర్మకర్తలుగా ఉన్నవి. వీరికి మన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేద్దాం.

ఇంకను మనవారు కట్టించిన దేవాలయాలుగానీ, ధర్మకర్తలుగా ఉన్నదేవాలయాలు గానీ మీకు తెలిసినచో నాకు తెలపగలరు. ఈ లిస్టులో యాడ్ చేద్దాం.

- సదాశివుని లక్ష్మణరావు

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర ఉత్సవాలలో శిష్టకరణాలు

26-01/2023, 74 వ గణతంత్ర ఉత్సవాలు 2023 లో మన శిష్టకరణాలు తమ విశిష్టత చాటుకున్నారు. ఇందులో అన్ని రంగాల్లో తమ ప్రతిభ, దేశభక్తి చాటుకున్నారు. వారి విషయాలు సంక్షిప్తముగా దిగువన ప్రచురించడం జరిగింది. వీరికి "లేఖ" మన్పపూర్వక అభినందనలు తెలుపుతుంది. చాలామటుకు ఈ వార్తలు సేకరించి మాకు పంపిన శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు గారికి మా ధన్యవాదములు.



1) రాజమండ్రిలోని కత్తిపూడికి చెందిన శ్రీ ఆర్ కేశవరావు కుమార్తె డాక్టర్ ఆర్. సౌందర్య (సిఎస్ఐఆర్ ల్యాబ్, భావ్‌నగర్ నుండి డాక్టరేట్ మరియు ఇప్పుడు దక్షిణ కొరియాలోని యోన్సెయ్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ డాక్టరల్ ప్రోగ్రామ్‌ను అభ్యసిస్తున్నారు) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణకు ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు, కత్తిపూడిలోని రెఫరల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో.



2) నిర్మల్ జిల్లా, తెలంగాణ జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ పోలాకి వెంకటేశ్వరరావు, యస్ టి పి యే, ఇరిగేషన్ సియేడి డిపార్టుమెంటు.

3) జిల్లాకలెక్టరు చేతులమీదుగా ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ గిరీష్ కుమార్, వి ఆర్ వో, వనవ, కొత్తూరు, శ్రీకాకుళం జిల్లా.

4) శ్రీకాకుళం జిల్లాకలెక్టరు చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ తిరుపతిపట్నాయక్ గారు, ఏ ఓ, యంపిడిఓ ఆఫీసు, మెళియాపుట్టి, శ్రీకాకుళంజిల్లా.



5) విజయనగరం జిల్లాకలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ ఇప్పలవలస సురేష్ గారు, ఎక్స్టెన్షన్ ఆఫీసరు, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ, భోగాపురంమండలం, విజయనగరం జిల్లా.



6) విజయనగరం జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ జి సీతారాం పాత్రో, డిప్యూటీ జైలర్, బొబ్బిలి, విజయనగరంజిల్లా.



7) విజయనగరం జిల్లాకలెక్టరు చేతులమీదుగా ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ ఆరికతోట సురేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపి ట్రాన్స్ కో, గరివిడి, విజయనగరం జిల్లా.





8) విజయనగరం జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందు కున్నారు మన శ్రీ బలరామమహంతి ఉమాశంకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్, రూరల్ వాటర్ వర్క్స్, విజయనగరం జిల్లా

9) విజయనగరం జిల్లా గరివిడి మండలం రామేశ్వర కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ వాండ్రంగి వెంకటేష్ లు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.



10) పార్వతీపురం మన్యం జిల్లా జిల్లాకలెక్టరు శ్రీ నిశాంత్ చే తుల మీదుగా ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ లోచర్ల రమేష్, డిస్ట్రిక్ట్ ఐ అండ్ పి ఆర్ ఆఫీసరు



11) పార్వతీపురం మన్యం జిల్లా జిల్లాకలెక్టరు శ్రీ నిశాంత్ చే తుల మీదుగా ఉత్తమసేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శ్రీ మహేంద్ర కుమార్ ఉరిటి, డివిజినల్ మేనేజరు, గిరిజన్ కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్.



12) నర్సీపట్నంలోని నలంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26-1-2023న జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు ముఖ్య అతిథిగా ఆహ్వానించబడిన నర్సీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACC చీఫ్ మేనేజర్, మన శిష్టకరణం సభ్యుడు శ్రీ కాశీమహంతి విజయ కుమార్.



13) విద్యార్థులకు చిన్న వయస్సు నుంచి దేశభక్తి ప్రేరేపించాలని శ్రీమతి డబ్బీర్ ప్రశాంతి చెప్పారు. భీమునిపట్నం స్థానిక బి. ఆర్. అంబేద్కర్ పాఠశాల లో జాతీయ జెండా ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు.

## శిష్టకరణ కార్పొరేషన్ పదవీకాలం పొడిగింపు



20/01/2023 శుక్రవారం సాయంత్రం రిలీజ్ చేసిన జీవోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ సభ్యుల పదవీకాలం పొడిగింపు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూషా పట్నాయక్ "వరుసగా నాకు రెండోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కర్ణ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. 20/01/2023 న రిలీజ్ చేసిన జీవోలో నాకు రెండోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కర్ణ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించి, అలాగే నాతోపాటు 55 బీసీ కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లకు రెండవసారి అవకాశం కల్పించినందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ... మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని తప్పక నిరూపించుకుంటానని మీకు హామీ ఇస్తున్నాను" అన్నారు.

శ్రీమతి అనూషా పట్నాయక్ కి "లేఖ" బృందం తరుపున హార్దిక శుభాకాంక్షలు మరియు అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## రూబిక్స్ క్యూబ్స్ లో చి. లికితేష్ ప్రతిభ

అఖిల భారత స్థాయిలో ఇటీవల జరిగిన రూబిక్స్ క్యూబ్స్ పోటీలలో విశాఖ నగరానికి చెందిన బాసూరు లికితేష్ ప్రతిభ చాటి వెండి పతకం ప్రశంసా పత్రం సాధించాడు. ఈ సందర్భంగా, విజేత హాబీలు, ఈ పోటీలో గెలుపొందడానికి చేసిన కృషి, కుటుంబ నేపథ్యం తదితర వివరాలు, లిఖితేష్ మాటల్లోనే: "నా పేరు బాసురు లిఖితేష్. నేను ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు అభ్యసిస్తున్నాను. నేను విశాఖలోని ద్వారకా నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థలో చదువుతున్నాను. నాకు చిన్నప్పటి నుంచి ఆటలాడటం అంటే ఇష్టం. అందులో భాగంగానే రూబిక్స్ క్యూబ్స్ ప్రాక్టీస్ అలవాటయింది. కోవిడ్ విరామ సమయంలో ఇందులో మరింత ప్రాక్టీస్ చేసి నన్ను నేను మెరుగుపరుచుకున్నాను. ఆ సాధన తోనే ఇటీవల జరిగిన ఆలిండియా క్యూబ్స్ కాంపిటీషన్లో సిల్వర్ మెడల్ సాధించాను. నా తండ్రి శ్రీ బాసూరు ప్రసాదరావు గారు దినపత్రికలో ఉపసంపాదకుడిగా పనిచేస్తున్నారు. నా తల్లి వారిజ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. నా చెల్లి శ్రీ ప్రజ్ఞ విశాఖలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతోంది. నా ఇద్దరు తాతయ్యలు శ్రీ బాసూరు శ్రీరామమూర్తి గారు శ్రీ యు రామకృష్ణ పట్నాయక్ గారు దివంగతులయ్యారు. ప్రస్తుతం అమ్మమ్మ శ్రీమతి భాగ్యలక్ష్మి గారు, నాన్నమ్మ శ్రీమతి బాసూరు ధనలక్ష్మి గార్లతో మేమంతా కలిసి విశాఖపట్నంలోని చిన్న ముసిడి వాడ లో నివసిస్తున్నాము. నేను భవిష్యత్తులో వేర్వేరు రూబిక్స్ క్యూబ్స్ పై మరింత పట్టు సాధించి ఆల్ ఇండియా లెవెల్లో గోల్డ్ మెడల్ సాధించాలని లక్ష్యంతో ఉన్నాను."

https://medium.com/@hariology/india-cubers-league-2022-23-results-ac81867e90cf










## "మిస్ భారత్" మనమ్మాయే !!!



హైదరాబాదుకు చెందిన మన శిష్టకరణ యువతేజం చి. కుప్పిలి సుమవర్ష గారు మై డ్రీమ్ ఎంటర్ టైన్ మెంట్ సంస్థవారు ఈ యేడాది నిర్వహించిన పోటీలో పాల్గొని మిస్ భారత్ ఎలైట్ యూ యస్ 2022 టైటిల్ ని కైవసం చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం. ఆశీస్సులందజేద్దాం.



## వ్యాస రచన లో చి. జాహ్నవి బహుమతి

బొబ్బిలి సంస్థానం ఇంగ్లీషు మీడియం హైస్కూలులో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని చి. శివ్వాం సాయి జాహ్నవి (శివ్వాం యుగంధర్ గారి కూతురు) వ్యాసరచనలో ద్వితీయ బహుమతి పొందింది. అభినందనలు, ఆశీస్సులు.







## సింహాద్రి అవార్డ్స్ ప్రధానో-త్సవంలో శ్రీ బి.వి.యన్. పాత్రో

శ్రీ సాయి శ్రీనివాస కల్చరల్ అసోసియేషన్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నాటక రంగంలోని ప్రముఖులకు సింహాద్రి అవార్డ్స్ ను విశాఖపట్నంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మన శిష్టకరణ పౌరాణిక నాటకాలలో నంది అవార్డు గ్రహీత, విశాఖపట్నం మధురవాడ వాస్తవ్యులు మరియు శ్రీ సాయి శ్రీనివాస కల్చరల్ అసోసియేషన్, విశాఖపట్నం ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ బి.వి.యన్. పాత్రో గారు ప్రధాన భూమిక నిర్వహించడం మనకెంతో గర్వకారణం. వీరికి అభినందనలు.

## ఉత్తమ నటుడుగా శ్రీ విశ్వేశ్వరరావుకు అవార్డు

పార్వతీపురం వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖులు, షార్టుఫిలిమ్ యాక్టర్ అయిన శ్రీ త్యాడ విశ్వేశ్వరరావు, భజరంగ్ క్రియేషన్స్, జైపూర్, ఒడిషా వారు నిర్మించిన "విలువైన స్నేహం" షార్ట్ ఫిలింలో నటించి ఉత్తమనటుడుగా ఒక కార్యక్రమంలో అవార్డును స్థానిక యమ్ యల్ యే చేతులమీదుగా అందుకున్న సందర్భంగా అభినందనలు.




## సిఎఫ్ ఇయు అధ్యక్షుడిగా శ్రీ గజపతిరావు ఎన్నిక



కోరమాండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయీస్ యూనియన్ 2023 - 2024 క్యాలెండర్ సంవత్సరానికి అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎన్.గజపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మంచి పారిశ్రామిక సంబంధాలను కొనసాగించి కార్మికులకు మంచి ప్రయోజనాలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

# కీర్తి కిరీటాలు

## 'కన్య కుమారి' లో శ్రీ రవీంద్రనాథ్

పార్వతీపురం వాస్తవ్యులు, మన సాహితీకళాకారులయిన శ్రీ పక్కి రవీంద్రనాథ్ మరలా ముఖానికి మేకప్ వేసుకున్నందుకు అభినందనలు. 'పుష్పక విమానం' వంటి వైవిధ్య భరితమైన చిత్రానికి దర్శకత్వం వహించి మొదటి చిత్రంలోనే తన ప్రతిభ ఏమిటో నిరూపించుకున్న శ్రీ దామోదర్ అట్టాడ దర్శకత్వంలో ఇపుడు రెండవ చిత్రం 'కన్య కుమారి' షూటింగ్ చురుగ్గా సాగుతోంది. ఈ చిత్రంలో శ్రీ పక్కిరవీంద్రనాథ్ గారికి ఒక మంచి పాత్రలో నటించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా దర్శకులు దామోదర్ అట్టాడకు ధన్యవాదములు తెలిపారు మన పక్కి రవీంద్రనాథ్.



## డా. శ్రీకాంత్ కి సేవా ఐకాన్ 2023 అవార్డు

1-1-2023 నాడు విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో విశాఖపట్నానికి చెందిన టీవీ2రిజమ్ అనే సంస్థ ఆధ్వర్యంలో విశాఖ వాస్తవ్యులు, మన శిష్టకరణ ప్రముఖులు, సేవాతత్పరులు, మానవతావాది, కవి, సాహితీకారులు అయిన డా. డబ్బీరు శ్రీకాంత్ కి సేవా ఐకాన్ 2023 అవార్డును ప్రదానంచేశారు. వీరు మరిన్ని అవార్డులు పొందాలని కోరుకుంటున్నాము.




## శ్రీ ఉమామహేశ్వరరావు కి జీవితసాఫల్య పురస్కారం

1-1-2023 నాడు విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో విశాఖపట్నానికి చెందిన టీవీ2రిజమ్ అనే సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం వాస్తవ్యులు, మన శిష్టకరన కవి, బాలసాహితీవేత్త అయిన శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు కి జీవితసాఫల్య పురస్కారం ను సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆర్ మణిభూషణ్ కుమార్ గారు ప్రదానంచేశారు. వీరు మరిన్ని అవార్డులు పొందాలని కోరుకుంటున్నాము. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## వాణీ గానసభ లో మన గాయని గాయకులు

1-1-2023 నాడు పార్వతీపురం పట్టణంలోని శ్రీ రాజా హిందీ కళాశాలలో జరిగిన 194వ వాణీ గానసభ లో పాల్గొని చక్కని గానాన్ని వినిపించారు మన శిష్టకరణ సంగీత కళాకారిణి, గాయని శ్రీమతి పక్కి శశికళ, మరియు గాయకులు శ్రీ రావువల్లి వాసుదేవరావు. ఈ సందర్భంగా సభలో వీరు సత్కారంకూడా అందుకున్నారు.





## పైకి & క్రిందికి వీక్షించే పెయింటింగ్

గ్రీన్ క్యాంపస్ ప్రోగ్రామ్ కింద 'పట్టణీకరణ మరియు సరస్సులు' అనే అంశంపై హైదరాబాద్‌లోని సైనిక్‌పురిలోని భవాన్స్ కళాశాల విద్యార్థిని ఛార్మీ పెయింటింగ్ కు గుర్తింపు లభించింది.





## చి. లాస్య కు ప్రపంచ స్థాయి డాన్స్ అవార్డు



గాజువాక శిష్టకరణ సంఘు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మణి పాత్రుని సత్యనారాయణ గారి అమ్మాయి చి. లక్ష్మీ లాస్య, ఇంటర్నేషనల్ కర్నాటిక్ డాన్స్ అసోసియేషన్, చెన్నై వారు నిర్వహించిన కంప్టేషన్ లో వరల్డ్ వైడ్ మెడల్, ప్రశంసాపత్రం అందచేశారు. చి. లక్ష్మీ లాస్య కు గాజువాక సంఘు సభ్యులందరూ ప్రశంసలు అందజేస్తూ, ఇంకా ఉన్నత శిఖరాలకు చేరాలని అభినందించారు

## స్ట్రాంగ్ మాన్ ఆఫ్ ఇండియా టైటిల్ దక్కించుకున్న చి. మౌళి

వెయిట్ లిఫ్టింగు రంగంలో రాణిస్తున్న మన శిష్టకరణం యువకుడు. సాలూరు వాస్తవ్యులు మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ బర్లి రామకృష్ణ గారి అబ్బాయి చి. బర్లి విజయ మౌళి (23 సంవత్సరాలు) జూలై 2022 నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల లో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 345 కేజీ ల విభాగం లో 3 వ స్థానం లో నిలిచి గెలుపొందాడు, బెంచ్ ప్రెస్ లో మొదటి స్థానం లో నిలిచి గెలుపొందాడు. అదేవిధంగా సెప్టెంబర్ 2022 నెలలో మధ్యప్రదేశ్, ఇండోర్ లో జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 360 కేజీల విభాగంలో మొదటి బహుమతి పొందాడు. ఇటీవల జనవరి 2023 నెలలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ లో జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 390 కేజీ ల విభాగం లో రెండవ బహుమతి, బెంచ్ ప్రెస్ లో మొదటి స్థానం లో నిలిచి గెలుపొందాడు.

అందుకు గాను స్ట్రాంగ్ మాన్ ఆఫ్ ఇండియా టైటిల్ దక్కించు కున్నాడు.

వీరికి అభినందనలు తెలియజేద్దాం

# కీర్తి కిరీటాలు

## ఆటల పోటీలలో చి. సాయిభగవతికి ప్రథమ బహుమతి



విశాఖపట్నం గోపాలపట్నంలో ఉన్న ఆదిత్య డిగ్రీకాలేజి వారి బిబియే వాళ్ళు నిర్వహించిన ఐపియల్ ఆటల పోటీలలో మొదటిసంవత్సరం బిబియే విద్యార్థిని అయిన చి. బలివాడ సాయిభగవతి (డాటరాఫ్ మన శిష్టకరణ ప్రముఖులు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు గారి కుమార్తె) మొదటి బహుమతి సాధించి మెడల్, షీల్డు మరియు ప్రశంసాపత్రం అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.

## శరత్కవికి కవి కిరణం జాతీయ పురస్కారం

జీవిత భాగస్వామికి జీవితాంతవు సేవా సఖ్యతలనబడు ఆరు విధాల పాత్రలను పోషించే భార్యామణి "కార్యేషు దాసి, కరణేషు మంత్రి, రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రీ, భోజ్యేషు మాతా, శయనేషు రంభా" అను స్త్రీ యొక్క షట్ధర్మాలపై 6 రోజుల కవితా పోటీలో విజేతగా నిలిచి కవి కిరణం బిరుదుతో పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా మీతో ఆనందాన్ని పంచుకుంటున్నాను.

\- శరత్కవి డబ్బీరు వెంకట రమణమూర్తి, హైదరాబాద్




## శ్రీ శివాజీ కి ఎలక్ట్రానిక్ మీడియా పురస్కారం

ఎలక్ట్రానిక్ మీడియాలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి ఎందరికో చేయూతనిచ్చి ఉన్నతులుగా తీర్చిదిద్దిన వ్యక్తి, మీడియా24 న్యూస్ ఛానెల్ అమరావతి హెడ్ అయిన శ్రీ ఉరిటి శివాజీ పట్నాయక్ హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలో జి.వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 16-1-2023 నాడు జరిగిన ఒక కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిభా పురస్కారం అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.

## శ్రీ తిరుమలరావుకు ప్రశంసాపత్రం




రాజాం రచయితల వేదిక సభ్యులు, కొత్తవలస ఎంపీయుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ కుదమ తిరుమలరావు మరో ప్రశంసాపత్రం సాధించారు.

నవభారత నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జాతీయస్థాయిలో కవితలను ఆహ్వానించగా తిరుమలరావు కవితను పంపి ప్రశంసాపత్రాన్ని పొందారు.

'దేశభక్తి -జాగృతి' అనే అంశంపై నిర్వహించిన ఈ కవితల పోటీలకు తిరుమలరావు 'అతడే ఒక సైన్యం' అంటూ కవితను పంపగా నవభారత నిర్మాణ సంఘ అధ్యక్షులు ఎస్. రవికుమార్ మరియు కార్యవర్గ సభ్యులు అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని పంపారు.

## గోదాదేవి అలంకరణలో చి. లక్ష్మి లాస్య

గాజువాక సంఘ నిర్వాహక కార్యదర్శి శ్రీ మణిపాత్రుని సత్యనారాయణ గారి కుమార్తె చి. లక్ష్మీ లాస్య, సింహాచల వరాహలక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ వారు తేదీ 14.01.2023 నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో గోదా దేవి కళ్యాణ మహోత్సవం సందర్భంలో, పాశురాలు కార్యక్రమం (తెలుగు సుప్రభాతం) గోదాదేవి అలంకరణలో ఆలాపించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చటకు వచ్చిన భక్తులెల్లరు ఆనందాతిశాయాలు వ్యక్తం చేసి పొగడ్తలతో ముంచెత్తారు. అలాగే ఆలయ కమిటీ పెద్దలు చి లక్ష్మీ లాస్యను హృదయ పూర్వకంగా అభినందిస్తూ ఆశీర్వదించారు.



# బహిరంగ వేదిక

## జీవిత సత్యం

మనిషి జీవితం ఇంటి తలుపులు లాంటిది. తెరిస్తే వెలుగు వస్తుంది, లేదంటే చీకటిగానే ఉంటుంది. అలాగే మనిషి శ్రమిస్తే సుఖం, లేదంటే కష్టం. అంతా మన చేతుల్లోనే ఉంటుంది. కష్టపడి సంపాదించుకున్నది పొదుపు గా ఖర్చు చేసుకుంటూ సంసారాన్ని నడుపుకొనే వారు పూరిగుడిసెలో ఉన్నా సంతోషంగా ఉండగలరు. లేదంటే అదుపులేని జీవితం గాలిలో దీపంతో సమానం. మనం ఎవరి మీదా ఆధార పడకూడదు, ఎవరితో పోల్చుకో కూడదు. మన మీద మనకు నమ్మకం ఉండాలి. అప్పుడే మనం ఏదైనా సాధించగలం. అలాగే మనం మాట్లాడే విధానం బట్టి నలుగురి లో ఒక మంచిస్థానం లభిస్తుంది. మనిషి యొక్క గొప్పతనము, ఆరడుగుల అందం లో ఉండుండదు. ఆలోచించి మాట్లాడే నాలుక మీద ఆధారపడి ఉంటుంది. సంస్కారం ఉంటే సంపదలు లేకపోయినా ప్రశాంత జీవితాన్ని అనుభవించవచ్చు. ఎంత సంపద ఉన్నా సంస్కారం లేకపోతే ఆ జీవితం వ్యర్థం. ఆశయంతో కూడిన జీవితం వెలుగులు నింపే గృహం వంటిది. ఏమీ చేతకాని వారికి ఎదుటి వారిని ఎగతాళి చేయడం మాత్రమే తెలుసు. సమర్థుడికి సామాన్యులను సైతం వారి నైపుణ్యాన్ని అభినందించడం తెలుసు. "నేను" అనే ఆత్మాభిమానం ఎంత పైకివతీసుకెళ్తుందో, "నేనే" అనే అహంకారం అంత కిందికి దిగజారుస్తుంది. కాబట్టి అహం అనేది మనసులోకి రానివ్వకూడదు. మనకు డబ్బు ఉన్నప్పుడూ, లేనప్పుడూ ఒకేలా ఉండాలి. మనసులో ఎప్పుడూ మంచిఆలోచనలతో ఉండాలి. అవకాశము ఉంటే అవసరం ఉన్నచోట చేతనైన సహాయము చెయ్యాలి లేదా మన పని మనం చేసుకుంటూ పోతే సరి. మన వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూసుకోవాలి. ఒకవేళ మన వల్ల ఎవరికైనా ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే సరిదిద్దుకోవాలి. జరిగిన తప్పిదాలను ఒప్పుకోవడం తప్పుకాదు. ఎందుకంటే ఎంత జాగ్రత్తగా ఉన్నా అనుకోకుండా కొన్ని తప్పులు జరుగడం మానవ సహజం. వాటిని సరిదిద్దుకున్న వారే మానవత్వం గల మనుషులు. ఎందుకంటే దేవుడు జ్ఞానం మనుషులకు మాత్రమే ఇచ్చేడు. ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం మన విధి. మనం ఒకరికి ఆదర్శం కావాలి గానీ ఇంకొకరికి ఇబ్బంది కాకూడదు ఇదే జీవిత సత్యం.

సర్వే జనా సుఖినోభవంతు.

\- డా. డబ్బీరు శ్రీకాంత్ (సహజ కవి)

# సంపాదకీయం

## "యద్భవం తద్భవత"

శిష్టకరణ ప్రియబంధు సమూహానికి "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

క్రొత్తం ఆంగ్ల సంవత్సరం, కొంగ్రొత్త ఆశలతో మొదలైంది. ఈ నెలలో మన వాళ్ళందరిని మనవారిని, మన ఊర్లలో సంక్రాతి కి కలుసుకుని మధురాతిమధుర అనుభవాలని ప్రస్తుతము నెమరు వేసుకుంటూ ముమ్మందుకు సాగిపోదాము.



మనము మన కులం ఎపుడు తక్కువగా అనుకుని లేదా మన మధ్య ఐఖ్యత లేదు అనుకుంటూ మనకు మనము తక్కువగా అంచనా వేసుకోవద్దని, అపుడప్పుడు విమర్శింకోవద్దని మనవి. మన అస్తిత్వం మనము కోల్పోతున్నామని భావన లోంచి మనము బయట పడాలి. ఎందుకంటే "యద్భవం తద్భవత"" అనే నానుడి అన్నీ సందర్భాల్లో నిజమౌతుంది చాలా వరకు.

చిన్న ఉదాహరణ చెప్పాలంటే, మీరు "ఈ మధ్య జనాల పేర్లు మర్చిపోతున్నాం" అని రిపీటెడ్‌గా అనుకుంటూ ఉన్నారనుకోండి. బ్రెయిన్ అలాగే ప్రోగ్రామింగ్ చెయ్యబడుతుంది. మీరు గుర్తుంచుకోవాలని ట్రై చేసిన ప్రతీసారీ గుర్తుంచుకోవలసిన పేరుని డెఫినెట్‌గా మర్చిపోయి, మన నెగెటివ్ ప్రోగ్రామింగ్‌ని విజయవంతంగా ప్రాసెస్ చేసి పారేస్తుంది బ్రెయిన్. అల్లాగే మన కులం గురుంచి తక్కువ గా మనము భావిస్తే అదే ప్రోగ్రామింగ్ అయితాది.

మీకు హెల్త్ బాలేదని అనుకుంటూ ఉండండి, ఖచ్చితంగా ఏదో ఒక సమస్య వస్తుంది. "బాలేదు బాలేదు" అనుకుంటున్న క్షణం నుండి బ్రెయిన్ వివిధ ఆర్గాన్ లకి ఆదేశాలు జారీచేసి, బాడీ మెటబాలిజాన్ని తారుమారు చేసి ఏదో ఒక డిస్కంఫోర్ట్ తలెత్తేలా చేసి తీరుతుంది. దానికి మనం అప్పజెప్పిన టాస్క్ ఏదైతే ఉందో, "మన హెల్త్ బాలేదని" దాన్ని కంప్లీట్ చెయ్యడమే దాని లక్ష్యం.

ఈ ప్రోగ్రామింగ్‌లో పాజిటివ్ ఏటిట్యూడ్ సాధించగలిగితే ఖచ్చితంగా ప్రతీ క్షణం చాలా అద్భుతంగా ఉంటుంది.

సో లైఫ్‌లో ప్రతీ క్షణం ఏ సిట్యుయేషన్‌ని ఎలా లీడ్ చేయాలన్నది మన చేతిలోనే ఉంటుంది. సో ఎలాంటి ఛాయిస్ తీసుకుంటే లైఫ్ అలా ఉంటుంది. మన సమాజము గురుంచి మనము గొప్పగా ఫీల్ అయితే, అల్లగే గొప్పగా ఉంటాది.

ఇదే మనము వ్యక్తిగతముగా తీసుకున్న కూడా ఇలాగె ఉంటుంది. ప్రతీ కండిషన్‌నీ, ప్రతీ అనుభవాన్నీ, ప్రతీ రోజునీ, ప్రతీ క్షణాన్నీ కొత్తగా చూస్తే, కొత్తగా రెస్పాండ్ అవుతూ పోతే బ్రెయిన్ డేటాబేస్‌లోని పాత రికార్డులూ, పనికిమాలిన చేదు జ్ఞాపకాలూ అన్నీ కొట్టుకుపోతాయి. లైఫ్ ఎప్పుడూ కొత్తగా ఉంటుంది. ఇపుడే లైఫ్ మొదలెట్టినంత తాజాగా ఉంటాం.

అలాగే మన కులాన్ని మనమే చిన్నచూపు చూసుకోకుండా, మన కులం గొప్ప కులం గానే భావిస్తూ, అందులో ఎలా సామాజికంగా, రాజకీయము ఎలా పైకి రావాలో ఆలోచిస్తూ లేదా ఆ దారిలో కృషి చేస్తున్న మన బంధువులకు సపోర్ట్, సహకారం, చేయూత ఇస్తూ ముందుకు పోతే మొత్తం పాజిటివ్ గ కాలక్రమేణా అద్భుతంగా, కొత్త తరం తో కులాభివృధి జరుగుతుంది.

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు "

*-జన్నుమహంతి వెంకట చంద్రబాబు .*

# ముఖాముఖీ

## శిష్టకరణాల డిజిటల్ క్రానికలర్

***పరిచయం అవసరం లేని "శిష్టకరణాల డిజిటల్ క్రానికలర్" అనే వ్యక్తిని లేఖ మీ ముందుంచుతుంది. తరచూ, ఈవెంట్ జరుగుతున్నపుడు ఈవెంట్‌లో పాల్గొనేవారు ఈవెంట్‌కి సంబంధించిన రిపోర్ట్‌ను అందుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ నివేదిక మన డిజిటల్ క్రానికలర్ యొక్క నైపుణ్యం గల వేళ్ల నుండి వస్తుంది. ఈపాటికి బలివాడ హరిబాబు మీ మనసులోకి వచ్చి ఉండవచ్చు. అవును, మేము అతని గురించే మాట్లాడుతున్నాము. ఆయన గురించి మరింత తెలుసుకుందాం.***

**మీ బాల్యం గురించి చెప్పండి.**

నేను గ్రామాల్లో చదివి చివరకు టెక్కలిలో పట్టభద్రుడయ్యాను. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం వచ్చింది.

**సామాజిక కార్యక్రమాల పట్ల ఆసక్తి ఎలా కలిగింది?**

నా చిన్నప్పటి నుండి, నాకు మన సంఘం మరియు బంధువులతో ఎక్కువ అనుబంధం ఉంది. నాకు సామాజిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉంది. నేను గత 20 సంవత్సరాలుగా కమ్యూనిటీ అసోసియేషన్ కార్యకలాపాల్లో పరోక్షంగా ఉన్నప్పటికీ, మన లెజెండ్, స్వర్గీయ శ్రీ ఎ.వి. జగన్నాధ రావు పట్నాయక్ గారి కార్యకలాపాలను నిశితంగా గమనించిన తర్వాత నేను చాలా చురుకుగా పని చేశాను. ఆయనే నాకు స్ఫూర్తి. శ్రీ బలివాడ అప్పల నరసయ్య గారు నన్ను శిష్టకరణం అసోసియేషన్‌లో ప్రవేశపెట్టారు, అక్కడ నేను సమాజ కార్యకలాపాలను మరింత అర్థం చేసుకున్నాను మరియు నా శక్తి మేరకు పనిని కొనసాగించాను.

ఈ రోజుల్లో, నేను "కుల భద్రత"ని పటిష్టం చేయడానికి మ్యాట్రిమోనియల్ కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నాను. ఆన్‌లైన్ మ్యాట్రిమోని సేవతో పాటు, నేను వధూవరుల పరిచయ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తాను. నేను బట్టలు, దిన సరుకులు పేదలకు అందించడం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడంలో, వైద్య ఆరోగ్య శిబిరాల నిర్వహణలో కూడా చురుకుగా ఉన్నాను. నేను మన కమ్యూనిటీ ప్రజలను ప్రేరేపించడానికి వివిధ సమస్యలపై వ్రాసి ముందుకు సాగుతున్నాను. ఇది మన కమ్యూనిటీ సర్కిల్‌లలో నన్ను గుర్తించేలా చేసింది. ఇది నాకు చాలా ఆనందంగా ఉంది.

**సామాజిక సమస్యలపై క్రమం తప్పకుండా రాయడానికి మిమ్మల్ని ప్రేరేపించినది ఏమిటి? భాష మీద మీకున్న పట్టు వల్లనా?**

నాకు భాషపై మంచి పట్టు ఉందని నేను అంగీకరించను, ఎందుకంటే నేను చాలా నేర్చుకోవాలి. నేను జర్నలిస్టు కావాలనుకున్నాను. కానీ అది కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుండి, సామాజిక సమస్యలపై నా ఆలోచనా విధానం బాగా పెరిగింది మరియు నేను సాంకేతికతను ఉపయోగించి సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించాను.

**మీకు తరచుగా సత్కారాలు అందుతున్నాయి. మీ అవార్డులు & రివార్డ్‌ల గురించి చెప్పండి.**

నా సామాజిక సేవా కార్యక్రమాలకు బాల రంజని ఇన్‌స్టిట్యూట్ అవార్డు ఇచ్చింది. ఆదరణ సంక్షేమ సంఘం నుంచి విశిష్ట సేవా పురస్కారం అందుకున్నాను. మన కమ్యూనిటీకి నేను చేసిన మొత్తం సేవలకు అనేక శిష్టకరణం అసోసియేషన్ల నుండి నేను అనేక అవార్డులు మరియు రివార్డులు అందుకున్నాను.



### శ్రీ బలివాడ హరిబాబు

| | |
|---|---|
| **తండ్రి:** | మోహన రావు పట్నాయక్ |
| **తల్లి:** | భగవతమ్మ |
| **భార్య:** | బిందురాణి |
| **పిల్లలు:** | సాయి పట్నాయక్ |
| | సాయి భగవతి |
| **పుట్టిన ఊరు:** | శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి దగ్గర పాలతలగం |

**దయచేసి మన యువతకు మీ సందేశాన్ని అందించండి.**

యువత ఖచ్చితంగా సంఘాలలోకి రావాలి, మన నాయకులతో కలిసి మెలిసి ఉండాలి మరియు వారి నుండి స్ఫూర్తి పొందాలి. మన సంప్రదాయాలు మరియు సంస్కృతి ఈ పద్ధతిలో తరువాతి తరానికి అందించబడాలి, లేకపోతే మన యువత సంఘాల నుండి డిస్‌కనెక్ట్ అవుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను, వారి తీవ్రమైన షెడ్యూల్‌లు ఉన్నప్పటికీ, వీలైనంత వరకు అసోసియేషన్‌లలో పాల్గొనేలా ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి.

*శిష్టకరణం సంఘం కోసం ప్రతిరోజూ ఆఫీసు పనివేళల తర్వాత మరియు సెలవుల్లో సామాజిక మరియు సాహిత్య కార్యక్రమాల కోసం సమయాన్ని వెచ్చించడం నిజంగా 18 సంవత్సరాల వయస్సులో గ్రామ సర్పంచ్ కావాలనే అతని ఆసక్తిని మనకు గుర్తుచేస్తుంది. పోటీ చేయడానికి కనీస నిర్ణీత వయస్సు కలిగి ఉండాలని, వయస్సు కారకంపై అతని దరఖాస్తు తిరస్కరించబడింది. తన కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించేందుకు లేఖ అతనికి మరింత బలం చేకూరాలని ఆకాంక్షిస్తోంది.*

*ఇంటర్వ్యూ మరియు సంకలనం*

*- మంత్రి నర్సింహారావు*

# ఆలంబన క్షేత్రం

## 2000 మంది కి దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ





మనవాళ్ళకే కాకుండా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మాకు ఎంతో కొంత బాధ్యత అంటూ... తమ స్వగ్రామం మైన శ్రీకాకుళం జిల్లా రాజాం నుండి రామభద్రాపురం రోడ్డు చీకటి వద్ద కీ. శే. ఏవీ జగన్నాథ రావు పట్నాయక్ గారి విగ్రహం వద్ద, వారి వివాహ దినోత్సవ జ్ఞాపకార్థం సుమారు 2000 మంది బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఏవీజే గారి కుటుంబ సభ్యుల నిర్వహించారు.

శ్రీమతి ఆగూరు లీలా కుమారిగారు మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు కులసంఘ నాయకుల పని మాత్రమే కాదు, అందరి బాధ్యతగా గుర్తెరిగి నిర్వహించాలని ఆశిస్తు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు ఈరోజు జగన్నాదరావు పట్నాయక్ గారి విగ్రహం వద్ద 2000 దుప్పట్లు, ఆహార పొట్లాలు అందజేశారు. సంకుచిత, విద్వేషపూరిత మనస్తత్వాలు విడనాడి, మేధావులమైన మనము, మన జాతి అభివృద్ధి తోపాటు సామాజిక కార్యక్రమాలపై దృష్టి సారించి, అందరి భావాలతో సామాజిక అసమానతలులేని వాతావరణం నిర్మితం కావాలని లీలాకుమారీ గారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో శ్రీమతి లీలాకుమారి కుటుంబ సభ్యులు, నందిగాం శ్రీనివాస్, గోపాలరావు, ప్రసాద్ దంపతులు, ఉమా దంపతులు, శ్రీ విఠల్ మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విశాఖపట్నం నుంచి బీజేపీ, శిష్టకరణ మహిళా నాయకులు శ్రీమతి కూరాడ పావని, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ కుప్పిలి గణేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## మదర్ తెరిసా సంస్థల సంక్రాంతి కానుకలు

భోగి, సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం కూడా 'మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనార్స్ క్లబ్' మరియు 'మదర్ తెరిసా కిడ్స్ స్కూల్' సంయుక్తంగా, విజయనగరం పట్టణంలోని అయ్యన్నపేట జంక్షన్ పరిసర ప్రాంతంలో ఉన్న అత్యంత నిరుపేదలకు ఈ సంక్రాంతి పండగ పర్వదినాన పదిహేను రకాల నిత్యావసర వస్తువులు 20 మందికి 'మదర్ తెరిసా కిడ్స్ స్కూల్' అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 'మదర్ తెరిసా సేవా సంఘం' అధ్యక్షులు అండ్ ఫౌండర్ అయిన మన శిష్టకరణ ప్రముఖ సేవాతత్పరులు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకరాజు కుటుంబం చే రెండు అనాథ ఆశ్రమాల కు విరాళం, అర్చకులకు పంచాంగాలు వితరణ

శ్రీకాకుళం పట్టణం ప్రభాకర్ కోలనీకి చెందిన మన శిష్టకరణ మానవతావాది, సమాజసేవకులు, నైరా వ్యవసాయ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ అయిన శ్రీ ఆరికతోట కనకరాజు మరియు వారి సతీమణి డా. ఆరికతోట ఉమా రెండు అనాథాశ్రమాలకు విరాళాలు అందించారు.



1. పాలకొండ దగ్గర తంపటాపల్లి గ్రామంలో ఉన్న అమ్మఒడి అనాథాశ్రమానికి రూ 6000/- నగదురూపంలో విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఈ అమ్మఒడి కి విరాళాన్నందించడం ఆనవాయితీగా ఉంది. 15 సంవత్సరాల క్రితం స్వంత భవనంలో స్థానిక వ్యక్తులచే స్థాపించబడి చక్కగా నడుస్తున్న ఈ అమ్మఒడి అనాథాశ్రమంలో 26 మంది వివిధ సామాజిక వర్గాలకు చెందిన అనాథ పిల్లలు ఉన్నారు. వీరందరూ 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకుంటున్నారు.



2. రాజాం లోని అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ అనాథ ఆశ్రమానికి రూ. 6 వేలు విరాళం అందించారు. ఈ ఆశ్రమంలో వివిధ కులాలకు చెందిన 48 మంది విద్య కోసం చేరారు. ప్రస్తుతం 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు రాములు సొంత భవనంలో పూర్తిగా దాతల సహకారంతో నడుస్తోంది. ఆరికతోట కనకరాజు తల్లిదండ్రులు కూర్మన్న, పోలమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ పేరున విరాళాలు నిత్యం అందజేస్తున్నారు. పేద ప్రజలకు విద్య కోసం మరింత సహకారం అందిస్తాన్నారు

3. 17-1-2023 నాడు వివిధ దేవాలయాల అర్చకులకు, పురోహితులకు శ్రీ శోభకృత్ నామ సంవత్సరం గంటలపంచాంగం 2023-2024 శ్రీ తంగిరాల మరియు శ్రీ బుట్టే పంచాంగకర్తల పుస్తకాలను ఉచితంగా అందజేశారు మన శిష్టకరణ సేవా తత్పరులు, శ్రీకాకుళం పట్టణానికి చెందిన శ్రీ ఆరికతోట కనకరాజు మరియు డా. శ్రీమతి ఆరికతోట ఉమా. వీరికి మరియు వీరి అబ్బాయి శ్రీ ఆరికతోట వెంకటదుర్గాప్రసాద్ గారి కుటుంబసభ్యులకు అభినందనలు.





వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## కుట్టు మిషన్లను పంపిణీ చేసిన భారత నిధి ఫౌండేషన్



మెసర్స్ భారత నిధి ఫౌండేషన్, వైజాగ్ (వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీ డిఎస్వి గోపికృష్ణ) 12-1-2023 న వైజాగ్ లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇందులో ఫార్మాజెల్ ఇండియా (ప్రై) లిమిటెడ్ నుండి వారి సిఎస్ఆర్ విరాళంతో అర్హులైన లబ్దిదారులకు 75 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 150 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి యంత్రాలను ఫౌండేషన్ అందజేసింది.

ఈ కార్యక్రమంలో భాగంగా వాడాడ సుబ్రహ్మణ్యం, పద్మావతి లకు ట్రస్ట్ అధినేత డబ్బీరు గోపికృష్ణ గారి చేతుల మీదుగా కుట్టు మిషన్ అందించారు.

జీవనోపాధి కోసం ఉద్యోగాలను ఏర్పాటు చేయడం, అలాగే వారి నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ ఫౌండేషన్ ట్రైనీలకు సహాయం చేస్తోంది. వారి లక్ష్యం 1000.

# ఆలంబన క్షేత్రం

## రాజాం సంఘం సంక్రాంతి చీరలు పంపిణీ

రాజాం ప్రాంతీయ శిష్ట కరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దిగ్విజయంగా 14వ సంవత్సరం మన కుటుంబాల్లో 45 మంది ఆడపడుచులకు సంక్రాంతి సందర్భంగా చీరలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం 2010 సంక్రాంతి నుండి ప్రారంభించడం జరిగింది. దీనికి సహకరిస్తున్న దాతలు అందరికి ధన్యవాదాలు. ఈ విషయం రాజాం ప్రాంతీయ శిష్ట కరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఉరిటి శశిభూషణరావు, కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతిరావు, కోశాధికారి శ్రీ పక్కి రమేష్ పట్నాయక్, కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు, మరియు పి ఆర్ ఓ శ్రీ అనంతపట్నాయకుని శ్రీను, ఒక ప్రకటనలో తెలియజేసారు.



## సాయిబాబ గుడి లో నిత్యాన్నదానం

విజయనగరం జిల్లా, మెంటాడ మండలం, చింతలవలస గ్రామంలో మన శిష్టకరణప్రముఖులు, దైవభక్తిపరాయణులు, షిర్డీ సాయిబాబా భక్తులు అయిన శ్రీ మార్కొండపట్నాయకుని తిరుమల రావు (శ్రీమతి కళావతమ్మగారు మరియు కీ. శే. మార్కొండపట్నాయకుని అప్పారావుగార్ల అబ్బాయి) మరియు వారి సోదరులు చింతలవలస గ్రామంలో శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా గారి ఆలయాన్ని కట్టించి నిత్యపూజలు జరిపిస్తున్నారు. అలాగే ఇక్కడ 365 రోజులూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఈ పరిసర ప్రాంతాలలో ఈ దేవాలయం మంచి పేరుపొందింది. వీరికి అభినందనలు తెలియజేద్దాం. వీరి ఫోన్ నెం 9492192308




## సంస్మరణ కార్యక్రమములో అన్నదానం

విశాఖపట్నం పర్ణశాల అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 306 శ్రీకృష్ణానగర్ లో కీ. శే. శ్రీమతి బగ్గాం వెంకటరత్నం గారి సంస్మరణ సందర్భంగా, ఆదిరత్న బగ్గాం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి తద్వారా సెయింట్ జోసెఫ్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో 70 మంది వృద్ధులకు మరియు రోడ్డు పై 80 మంది నిరాశ్రయులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బగ్గాం శ్రీనివాసరావు, శ్రీమతి బగ్గాం సుజాత దంపతులు మరియు ట్రస్ట్ సభ్యులు, శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ చైర్మన్ శ్రీ పి. వి. వి. ప్రసాదరావు పట్నాయక్, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంకు మేనేజర్ శ్రీ వంతరం చంద్రమౌళి, శ్రీ బగ్గాం శ్రీఆదిత్య, శ్రీ బలివాడ రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కేటరింగ్ సిబ్బంది కి సంక్రాతి కానుకలు



శ్రీకాకుళం పట్టణం లోని శ్రీ సాయి కేటరింగ్ యజమాని, మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ జొద్దుమహంతి సాయికుమార్ వారి సిబ్బందికి సంక్రాంతి కానుకగా నిత్యావసరవస్తువులు, నూతన వస్త్రాలు మరియు మూడువేల రూపాయల నగదు బోనస్ నూ అందించారు. వీరి ఔదార్యానికి అభినందనలు. ప్రతిసంవత్సరమూ ఈ కార్యక్రమం క్రమంతప్పకుండా చేస్తున్నారు. వీరికి శుభాకాంక్షలు.

## దుప్పట్లు పంపీణీ

కొంతమంది నిరుపేదలకు కీ. శే. ఏవీ జగన్నాధరావు పట్నాయక్ గారి జ్ఞాపకార్థం, వారి ఆర్థిక సహాయంతో సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో దుప్పట్లు పంపిణీ శ్రీమతి కూరాడ పావని, బలివాడ హరిబాబు నేతృత్వంలో నిర్వహించడమైంది.



## పార్వతీపురం లో మనవారి కుటుంబాలకు సంక్రాతి

శిష్టకరణ సంక్షేమ సంఘం పార్వతీపురం వారి ఆధ్వర్యంలో శిష్టకరణ బంధువులలో ఆర్థికంగా వెనుకబడి వున్న కుటుంబాల వారికి 'సంక్రాంతి సాయాన్ని' ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణ సంఘం, ప్రధాన కార్యదర్శి శ్రీ బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) చేతుల మీదుగా అందించడం జరిగింది. పార్వతీపురం మరియు పరిసర గ్రామాలకు చెందిన 34 కుటుంబాలకు చెందినవారు ఈ కార్యక్రమంలో సంక్రాంతి సాయాన్ని అందుకున్నారు. 2-1-2023న జరిగిన కార్యక్రమంలో ప్రతి ఒక కుటుంబానికీ ఐదువందల రూపాయల విలువ చేసే కిరాణా సరుకులను మరియు ఐదు వందల రూపాయల నగదును అందించడం జరిగింది. కాగా ఈ కార్యక్రమం కోసం తమ భాగస్వామ్యంగా 'మనవాళ్ళకు మన సాయం' వాట్సప్ గ్రూపుకు చెందిన సభ్యులు తమ నిధి నుండి పది వేల రూపాయలను అందజేశారు.



## సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ వారి నిత్యావసరాల పంపిణి

విజయనగరం వాస్తవ్యులు, సుధారాణి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, మన శిష్టకరణ ప్రముఖ నాయకులు అయిన శ్రీ మార్కొండపట్నాయకుని గౌరీశ్వరరావు (యం పి జి ఈశ్వరరావు ) గారు సంక్రాంతి సందర్భంగా 14-1-2023 నాడు గుంటూరువారి వీధిలోని బృందావనం అపార్టుమెంటు కాంప్లెక్స్ లో 50 మంది పేదకుటుంబాలకు నిత్యావసరాలు అందించారు. వీరి ఔదార్యానికి అభినందనలు.



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ 17 ఈవెంట్ విజయవంతం

శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ లేఖ ద్వారా మన సేవా కార్యక్రమాలు కు స్పూర్తి పొంది మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ ద్వారా వీరి కుటుంబానికి సహాయం చెయ్యమని రాయపూర్ వాస్తవ్యులు శ్రీ కొండవలస శ్రీనివాసరావు మనకి తెలియపరిచారు. ఈ విషయమై మన గ్రూపు బందువు, శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ బి.పి.సి.కె. మోహన్ రాజు స్వయం గా వీరి నివాసానికి వెళ్లి, వీరి పరిస్థితిని పరిశీలించి వీరికి సహాయం అవసరమని మనకి తెలియపరిచారు.

శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ లో పెట్టగా గ్రూపు లో సేవా మూర్తుల సహాయార్థం మనకి అందిన ఆర్థిక సహాయం 47018/-. ఈ ఆర్థిక సహాయం లో కొంత అమౌంట్ అనగా 9000/- తో తేది 01-01-2023 న విజయనగరం హోల్ సేల్ మార్కెట్ నందు ప్యాకింగ్ మెషిన్ మరియు మెటీరియల్ ను గ్రూపు బంధువులు సమక్షములో కొనుగోలు చేసి, మిగిలిన అమౌంట్ 47018-9000=38, 018/- ను బందువుల సమక్షంలో లోకల్ నివాసముంటున్న మన గ్రూపు బందువు శ్రీ అరసాడ త్రినాధ్ వర ప్రసాద్ నివాసంలో శ్రీ కుప్పిలి పార్వతి గారికి



అందజెయ్యడమయినది. ఇంతటి తో ఈ 17 వ సేవా కార్యక్రమం ముగించడమయినది.

*- శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు పోస్టింగ్ నుండి సేకరణ*

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ 18వ ఈవెంట్

విశాఖపట్నం గాజువాక వాస్తవ్యులు శ్రీ కంటిమహంతి నాగభూషణం గత 8 నెలలు గా లివర్ సమస్య తో బాధపడుతున్నారు. ఈయన భార్య కంటిమహంతి గాయత్రి గారు, ఒక కుమారుడు (7 వ తరగతి) తో గాజువాకలో అద్దె ఇంటిలో నివశిస్తున్నారు. ప్రస్థుతం లివర్ సమస్య కారణంగా ఇంటి వద్దనే మంచానికి పరిమితం అయిపోయారు.

నెలకు ఇంటి అద్దె (అద్దె నెలకు 3000 /-), మందుల ఖర్చులు మరియు ఆర్థిక సమస్యలతో, ఇల్లు గడవడం కష్టం కావడం వలన, ఈ కుటుంబం మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ నుండి సహాయం కోరుతుంది.

సహాయం చేయదలచిన వారు ఎప్పటిలానే ఉమా మహేశ్వరరావు పక్కి ఫోన్ పే ఆర్ గూగుల్ పే నంబర్ 9392234863 కు మీ సహాయం పంపగలరు.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939


## చీరలు, పెన్నుల పంపిణి





విశాఖపట్నం వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖులు, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ అయిన శ్రీ వంతరాం చంద్రమౌళి ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలోగల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 110 మందికి పెన్నులు, పెన్సిల్లు, బిస్కట్లు పంపిణీచేశారు.

అలాగే రేగిడి మండలం వన్నలి గ్రామంలో పేదవారికి చీరల పంపిణీ కూడా వారి మనవడు చి. షన్విక్ సాయి వేదాంశు పుట్టినరోజుసందర్భంగా 6-1-2023 నాడు చేశారు.

వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## దివ్యాంగుల కు డ్రైఫ్రూట్స్ వితరణ

విశాఖపట్నం వాస్తవ్యులు, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రా ఆర్టిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన శ్రీ శేఖరమంత్రి ఉగ్రనరసింహమూర్తి (సన్మూర్తి) సంక్రాంతి సందర్భంగా 15-1-2023 నాడు దివ్యాంగులకు జీడిపప్పు, ఖర్జూరాలు తదితర డ్రైఫ్రూట్స్ పేకెట్లను అందించారు. వీరి ఔదార్యానికి అభినందనలు, శుభాకాంక్షలు. సేవా భావంతో మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాము. ఇది స్ఫూర్తిదాయకం



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## శ్రీ వకుళాభరణం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు, కేలండరు ఆవిష్కరణ



తెలంగాణ శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవాహక వర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణరావు శిష్టకరణం పిలుపు మేరకు బి సి కమిషన్ అధ్యక్షులు శ్రీ వకుళాభరణం కృష్ణమోహన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, “స్వా" 2023 కేలండరు ఆవిష్కరణ మరియు జ్ఞాపిక దుస్సాలువ తో సత్కరించడం అయినది. కమిషన్ సభ్యులు అతిత్వరలో తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ పథకం లలో ఒకటి మన కులానికి అందించగలనని భరోసా ఇచ్చారు. ఈ శుభదిన కార్యక్రమం లో శ్రీ బర్లి విజయకుమార్, శ్రీ డబ్బీరు శరత్, శ్రీ మంత్రి నర్సింహారావు, శ్రీ కొట్టక్కి వెంకటేశ్వరావు, శ్రీ డబ్బీరు పారథసారథి. శ్రీ పి. ప్రకాష్ రావు. శ్రీ డి. నరేష్ పట్నాయక్, శ్రీ కుప్పిలి జగదీష్ పట్నాయక్ పాల్గొన్నారు.



## శ్రీ ప్రతాప్ రాజ్ కుమార్తె కు మంత్రి అభినందనలు

సనత్‌నగర్ కైలాశ్‌నగర్‌కు చెందిన ప్రతాప్‌రాజ్, రేణుక దంపతుల కుమార్తె నీలిమ సనత్‌నగర్ సెయింట్ థెరిస్సా స్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. ఆమె చదువుతో పాటు క్రీడలు, వైజ్ఞానిక అంశాల్లో ప్రతిభ చాటుతోంది. శనివారం చి. నీలిమ ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని కలువగా ఆయన ఆమెను అభినందించారు. క్రీడలు, మేధాశక్తిని పెంచే అంశాల్లో కూడా రాణిస్తుండడం ప్రశంసనీయమని అన్నారు. కార్పొరేటర్ లక్ష్మి బాలిరెడ్డి కూడా పాలుగొని ప్రశసించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## ఎ. పి. శిష్ట కరణ సంఘం సమావేశం

రంగరంగ వైభవంగా ఆరు జిల్లాల కు చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల రాకతో శిష్టకరణ కల్యాణ మండపం కళకళలాడింది.

శ్రీ యస్. యన్. కె. మహంతి శిష్టకరణ కుల బంధువులందరు ఒబిసి సాధన కు కలిసిరావాలని పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ రాష్ట్రంలో ఉన్న మన శిష్ట కరణ కుల బంధువులందరికీ ముమ్మందు గా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిరి. శిష్టకరణ కులాన్ని ఒబిసి లో చేర్చుటానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను దఫదఫాలుగా కలిసి విజ్ఞప్తులు చేసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడమైనదని తెలిపిరి. రాష్ట్ర స్థాయిలో తన దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించడమైనవని తెలిపిరి. శిష్ట కరణ బంధువులు అందరూ ఐకమత్యంగా ఉంటూ మన కుల బంధువులందరికీ శాశ్వతంగా ఉపయోగపడే అనేక ప్రయోజనాలు అందిపుచ్చుకోవాలని తెలిపిరి. విశిష్ట అతిథి శ్రీ వెంకటేశ్వర బెనర్జీ గారు మాట్లాడుతూ మన కులంలో వుండి అవగాహన లేని కారణంగా కొన్ని సంక్షేమ పథకాలు పొందలేని వారిని ఆయా బ్రాంచిలకు చెందిన నాయకులు గుర్తించి కార్పోరేషన్ కు గాని రాష్ట్ర సంఘం నకు గానీ ఆలిండియా సంఘానికి గాని తెలిపిన ఎడల తప్పనిసరిగా వారికి సహకరించగలమని తెలిపిరి. ఐకమత్యంతో ముందుకు వెళ్తే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని అందరం చేయిచేయి కలిపి ఒ. బి. సి ని సాధించుకుందాం అని తెలిపారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి గత సమావేశంనుండి నేటివరకు చేసిన ప్రాతినిధ్యాలు కార్యక్రమాలు నివేదిక రూపంలో వివరించిరి. రాష్ట్ర కోశాధికారి శ్రీ బి.వి.యన్. పాత్రో ఆర్థిక నివేదిక ను ప్రవేశ పెట్టిరి. మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి గారు తన శక్తి మేరకు సంఘాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపిరి. మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీమతి కుప్పిలి ఆషాలత గారు మహిళా లోకాన్ని చైతన్య పరిచి మన కులాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపిరి. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జయితి ఉమామహేశ్వరరావు గారు శిష్టకరణాల ఐక్యతకు సంఘాభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపిరి. వివిధ జిల్లాల ప్రతినిధులు శ్రీ సాహిని శ్రీనివాసరావు గారు, శ్రీ బాసూరు కాంతారావు గారు (పార్వతీపురం మన్యం జిల్లా), శ్రీ రాజాం అప్పలనరసయ్య, కొట్టు ఉమామహేశ్వరరావు, పాత్రేరు సందీప్ కుమార్ (విజయనగరం జిల్లా), శ్రీ బలివాడ అప్పలనరసయ్య, శ్రీ శ్రీసాహిని రమేష్, శ్రీ డి. హరనాద్, మంత్రి మూర్తి గారు (విశాఖ జిల్లా), శ్రీ యస్.వి.యన్. పట్నాయక్, శ్రీ మానాపురం బాస్కరరావు (ఎలమంచిలి జిల్లా), శ్రీ సూర్యనారాయణ (తూర్పు గోదావరి జిల్లా), శ్రీ మరుపల్లి యగ్నేశ్వరరావు (శ్రీకాకుళం జిల్లా) తదితరులు సంఘ పురోభివృద్ధి కి సూచనలు ఇచ్చిరి.



భోజనానంతరం రాష్ట్ర సంఘం లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుట రాష్ట్ర సంఘం బలోపేతం కోసం అదనంగా కొంతమందిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొనుట రాష్ట్ర సంఘం లో మహిళా విభాగం ఏర్పాటు చేయుట జరిగింది. పాత క్రొత్త కార్యవర్గ సభ్యులు అందరినీ మన శిష్ట కరణ కార్పొరేషన్ ఛైర్ ఫర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారు స్వయంగా దుశ్శాలువలతో సత్కరించి ప్రమాణ స్వీకారాలు చేయించిరి. రాష్ట్ర కన్వీనర్ శ్రీ కె. శివప్రసాదరావు గారు మన తక్షణ కర్తవ్యం అయిన ఒబిసి సాధన తదితర ఏకగ్రీవ తీర్మానాలు చదివి, అందరి ఆమోదం తదుపరి వందన సమర్పణ తో సమావేశం ముగిసినది. సమావేశంలో పాల్గొన్న అందరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు.

నమస్కృతులతో ....

ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఎ. పి. శిష్ట కరణ సంఘం

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శిష్ట కరణ సామాజిక భవన నిర్మాణమే మన ధ్యేయం

సామాజిక భవన నిర్మాణమే మన ధేయమని శ్రీకాకుళం శిష్టకరణ సంఘం నాయకులు భావించారు. ఈమేరకు ఆదివారం సంఘ అధ్యక్షుడు బెహరా రామచంద్ర రావు ఆధ్వర్యంలో అసంపూర్ణ నిర్మాణం లో వున్న సామాజిక భవనాన్ని సంఘ సభ్యులు సందర్శించారు. నిర్మాణ పనుల పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించారు. వసూలైన విరాళాలు, ఖర్చు చేసిన లెక్కలు సమీక్షించారు. నిధుల సేకరణ కు కార్యాచరణ చేశారు. ఈ కార్యక్రమం లో గోకుల్ విజయ్, ఆరికితోట కనకరాజు, అప్పారావు మాస్టర్, సుందరగిరి సంజీవరావు, డబ్బీరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు



## మర్యాదపూర్వక కలయిక

విశాఖపట్నం మిథిలాపురి కాలనీలోని ఆల్టియస్ అపార్టుమెంటులో ఉంటున్న సీనియర్ శిష్టకరణ ప్రముఖులు, శిష్టప్రతిభ పత్రిక వ్యవస్థాపక సంపాదకులు అయిన శ్రీ దధిరావు సత్యమూర్తిగారు మరియు శ్రీమతి దధిరావు స్వర్ణలత దంపతులను కలిసి, వారికి సీతమ్మధార శిష్టకరణం సంఘం వారి నూతనసంవత్సరం 2023 డైరీని మరియు పంచాంగం పుస్తకాన్ని అందజేయడం జరిగింది. వారు సీతమ్మధార సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీ జి వి యల్ కు ఓబిసి కోరుతూ విన్నపం

శిష్టకరణ సంఘ నేతలు కలిసి శిష్టకరణాలను ఓబీసీలో చేర్చమని వినతిపత్రం ఇచ్చారు. గౌరవ రాజ్యసభ సభ్యులు శిష్టకరణ నాయకులందరి మధ్యలో కూచుని మాటాడి కులం పరిస్థితులను తెలుసుకున్నారు. తదుపరి వినతి పత్రం అందుకుని తప్పకుండా తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. శిష్టకరణ నాయకులందరి సమక్షంలో వీరిని ఘనంగా సన్మానించారు. పాల్గొన్నవారిలో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం నుండి అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, శ్రీ యమ్ సింహగిరిపట్నాయక్, శ్రీమతి కూరాడపావని, శ్రీమతి ప్రేమాపట్నాయక్, శ్రీ బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ పి వి వి ప్రసాదరావు, శ్రీ శివప్రసాద్, శ్రీ పక్కి సీతారామస్వామి, శ్రీ శాలివాహన, శ్రీ కె. వి. రమణ, విశాఖజిల్లాసంఘం నుండి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ప్రభాకరదాసు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ పి. వి. టి. రమణారావు, శ్రీ మంత్రి ఉమామహేశ్వరరావు, శ్రీ సదాశివుని దీపక్ కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి. వి. యల్. నరసింహరావు బాపట్ల కాలేజి సహవిద్యార్థి అయిన శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారితో కూడా ముచ్చటించడం జరిగింది. వారి విలువైన సమయాన్ని మన సమస్యలను తెలుసుకోడానికి వెచ్చించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఫోటోలలో... 1) సమావేశానికి ముందు వేచివున్న దృశ్యం 2) కులనాయకులతో గౌరవ రాజ్యసభ సభ్యులు రౌండు టేబుల్ సమావేశం 3) శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీ సింహగిరిపట్నాయక్ ల నుంచి వినతిపత్రం తీసుకోవడం 4) నాయకులనుంచి వివరాలు తెలుసుకుంటున్న గౌరవ రాజ్యసభ సభ్యులు 5) దుశ్శాలువతో, పూలమాలతో, అరసవల్లి సూర్యనారాయణమూర్తి చిత్రపటము అందజేసి ఘనసత్కారం చేసిన నాయకులు. 6) సమావేశమనంతరం నాయకులందరు తీసుకున్న ఫోటో.




## ఎండాడ బ్రాంచ్ కార్యవర్గ సమావేశం

శ్రీ నర్సిపురం రవికుమార్ పట్నాయక్ (ఉపాధ్యక్షులు) గారు ఇంటిలో శిష్టకరణ సేవా సంఘం, ఎండాడ బ్రాంచ్ కార్యవర్గ సమావేశం జరిగినది. పలు కీలక నిర్ణయాలు మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు తీసుకోవడం జరిగినది.

ఎండాడ మ్యారేజ్ బ్యూరో అధ్యక్షురాలుగా శ్రీ శివం జ్యోతి ని ఎన్నుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కల్లేపల్లి శంకర్రావు అధ్యక్షులు, శ్రీ నర్సిపురం రవికుమార్ ఉపాధ్యక్షులు, శ్రీ డొంకాడ అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి, శ్రీ గండ్రేటి శ్రీనివాసరావు కోశాధికారి, శ్రీమతి కే శోభారాణి మహిళా ప్రధాన కార్యదర్శి, శ్రీమతి ఎన్ గీతాభారతి జాయింట్ సెక్రెటరీ పాల్గొని మ్యారేజ్ బ్యూరో అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీ శివం జ్యోతి గారికి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.



## సీఎం దృష్టికి ఓబీసీ సమస్య – హామీ

శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చే అంశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూష పట్నాయక్ నివాసంలో మంత్రికి డైరెక్టర్లు పలు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా శిష్టకరణాల అభివృద్ధికి కావలసినసహాయ సహకారాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల శ్రీమతి అనూషకు జన్మించిన కుమారుడు కుషాన్ మహంత్‌నుమంత్రి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్ణకరణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్.కె. మహంతి, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తో సమావేశం

రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను ఆదరించే ప్రభుత్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మబగాంలోని క్యాంప్ కార్యాలయంలో శిష్టకరణాల సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపునిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు వైఎస్సార్‌సీపీ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, శిష్టకరణ సంఘ నాయకులు విశ్రాంత జడ్జి శ్రీ ఎస్ ప్రభాకరరావు, విశ్రాంత ఎంపీడీఓ శ్రీ డి. రఘు, శ్రీ రామ్మోహన్‌రావు, శ్రీ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు



## కంచరపాలెం విశాఖ సంఘం కార్యవర్గ కుటుంబ సమ్మేళనం, క్యాలెండరు పంపిణి

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గ కుటుంబ సమ్మేళనం లిల్లీపుట్స్ స్కూల్ లో (ఈ పేరు వింటేనే వైబ్రేషన్స్ వస్తుంది. ఎంతోమంది విద్యార్థులకు తీర్చిదిద్ది, ఉన్నత స్థానాల లో నిలబెట్టే ఈ విద్యానిలయం మన సంఘానికి ఒక దేవాలయం గా మారింది.) నూతన సంవత్సరం సందర్భంగా, 2023 క్యాలెండర్ కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించి, కుటుంబ సభ్యులందరికీ ఒకరికి ఒకరు అందజేసుకున్నారు.

కొత్త ఏడాది కదా అని కేక్ కట్ చేసి, ప్రత్యక్షంగా ఒకరికొకరు మన కుటుంబాలు ఈ యేడు ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అనంతరం మన సంఘం సభ్యులు ఎల్లమహంతి దంపతులు కమిటీ సభ్యులందరికీ ఒక చిరు కానుక అందజేశారు. అలాగే విశిష్ట అతిథులుగా హాజరైన హైదరాబాద్ శిష్టకరణ సంక్షేమ సంఘం నుంచి శ్రీ పోలాకి తిరుపతిరావు, జిల్లా శిష్టకరణ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ పివిటి రమణారావు, తదితరసభ్యులు పాల్గొని, ఈ సంఘం అభివృద్ధికై పలు సూచనలు సలహాలు అందించారు.

అలాగే శ్రీ పివిటి రమణారావు మాట్లాడుతూ ఒక నిరుపేద మహిళకి, మన సంఘం ద్వారా దత్తత తీసుకుంటాను అని సభ ముఖంగా ప్రకటించారు. ధన్యవాదములు.

అనంతరం విశాఖ జిల్లా క్యాలెండర్లు, హైదరాబాద్ శిష్టకరణ సంక్షేమ సంఘం క్యాలెండర్లు కూడా సభ్యులకి అందజేయడమైనది.



## వంశ వ్యవస్థాపక దేవాలయం లో గోదాదేవి కళ్యాణం

శ్రీకాకుళం జిల్లా కుప్పిలి గ్రామంలో మన శిష్టకరణ ప్రముఖులు, విశ్రాంత అధ్యాపకులు అయిన శ్రీ కుప్పిలి గణేష్ పాత్రో గారి వంశస్థులచే నిర్మించబడి, నిత్య నైవేద్య కైంకర్యాలందుకుంటున్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మీదేవి ఆలయం ప్రాంగణంలో ఈ సంవత్సరం 14-1-2023 భోగీ నాడు శ్రీశ్రీశ్రీ గోదాదేవి కల్యాణమహోత్సవ వేడుకలు ధర్మకర్తలయిన, స్థానిక నివాసులైన శ్రీ కోటేశ్వరరావు పాత్రో దంపతులు, శ్రీ గణేష్ పాత్రో దంపతులు మరియు కుటుంబసభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## ఆదిత్య వాకెర్స్ వారి ప్రసాద పంపిణి

రథసప్తమి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో ఆదిత్య వాకర్స్ క్లబ్ తరఫున ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం, అధ్యక్షులు, ఆదిత్యవాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగినట్లు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కుచెందిన శిష్టకరణం మహిళానాయకురాలు శ్రీమతి డ బ్బీరు వసంత లక్ష్మి గారు పాల్గొన్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## సీతమ్మధార సంఘం 2023 డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం టైకూన్ హోటల్ మేడపైన నాలుగవ ఫ్లోర్ లో ఉన్న బిల్డర్స్ అసోసియేషన్ హాల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సీతమ్మధార శిష్టకరణ సంఘం వారి నూతన సంవత్సర డైరీ 2023 ను ముఖ్యఅతిథి శ్రీ మంత్రి రాజశేఖర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరయినఇతర అతిథులు శ్రీ అల్లెన రమేష్ కుమార్, శ్రీ సన్యాసిర్తి, విశాఖజిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ప్రభాకరదాసు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు తదితరులు. సీతమ్మధార శిష్టకరణ సంఘం సీనియర్ నాయకులు శ్రీ మన్మధరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సాలూరు మోహనరావు, కోశాధికారి శ్రీ సదాశివుని శ్రీనివాస్, శ్రీ కళాభారతి రమేషు, శ్రీ కొట్టక్కి రమేష్, అందరు కార్యవర్గ సభ్యులు హాజరయినారు. డైరీ 2023 ఆవిష్కరణానంతరం ఆహూతులందరికి కొత్తడైరీలను అందజేయడం జరిగినది.



## వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కు విన్నపం

ఆంధ్రప్రదేశ్లోని శిష్టకరణం కులానికి సంబంధించి బిసి ధ్రువీకరణ పత్రాలు రాష్ట్రంలోని 26 జిల్లాలో కొన్ని జిల్లాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా రాయలసీమ సంబంధించి కొన్ని మండల ఆఫీసుల్లో ఈ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని శిష్టకరణ తెలుగుదేశం రాష్ట్ర కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా పేర్కొన్నారు.

రాజా మాట్లాడుతూ ఆ ఇంటి పేరు సంబంధించిన సర్టిఫికెట్ గాని లేక రాష్ట్ర జిల్లా పట్టణ రిజిస్టర్ కమిటీలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు గాని, సంబంధిత అధికారులకు ఆధారాలు చూపిన ఎడల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి గౌరవనీయులు అంబటి శంకర్ నారాయణ ని కోరారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల కార్యదర్శి నెంబర్ శ్రీమతి పి మాధవి లత ఆల్ ఇండియా శిష్టకరణం కోశాధికారి శ్రీ గుమ్మా ఉమాశంకర్, శ్రీ డి నరేంద్ర, శ్రీ అక్కుమహంతి ఓం, మొదలగు వారు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## తిలక్ భారతి పాఠశాలలో 74వ గణతంత్ర వేడుకలు, సరస్వతీ పూజ




తిలక్ భారతి పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు సరస్వతీ పూజలు జరిగాయి 26 జనవరి, 2023న తిలక్ భారతి పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మరియు ఉత్సాహంగా జరుపుకున్నారు. డైరెక్టర్ శ్రీమతి రాజ్ కుమారి పాత్రో జెండా ఎగురవేసిన తరువాత అద్భుతమైన PT నృత్యం మరియు దేశభక్తి గీతాలు ఆగస్ట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. తల్లిదండ్రులు కూడా సరస్వతి పూజను చూసారు, ఇది TBS మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో అద్భుతమైన ఆనందాన్ని మరియు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ప్రెసిడెంట్ సర్ లేకుండా జాతీయ ఉత్సవాలను జరుపుకోవడం ఇదే మొదటిసారి కాబట్టి స్వర్గీయ శ్రీ వై ఎస్ ఎన్ పాత్రో ప్రతి క్షణాల్లో జ్ఞాపకం చేసుకున్నారు.

## సిద్ధి వినాయక ఆలయంలో వివిధ పోటీలు




శ్రీ జి స్వామి, ప్రెసిడెంట్ ఆంధ్రా అసోసియేషన్ రాయపూర్ ఆధ్వర్యంలో, సిద్ధి వినాయక మందిర్ కమిటీ సరస్వతీ పూజ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించింది. చిన్నారులకు డిబేట్, శ్లోక పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. తిలక్ భారతి స్కూల్‌లో చదువుతున్న 7వ తరగతి ఆదిత్య డిబేట్‌లో రాణించాడు. తిలక్ భారతి పాఠశాల నుండి శ్లోక విజేతలు కరణ్ మరియు మాసుమ్ రహంగ్‌డేల్ కూడా వరుసగా మొదటి మరియు రెండవ బహుమతులు అందుకున్నారు. ఆసక్తిగల ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేందుకు పసిబిడ్డలు ఫ్యాన్సీ-డ్రెస్ పోటీల్లో పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు

ఆంధ్ర బ్రాహ్మణ సమాజ్, రాయ్ పూర్ జనవరి 22న గుజరాతీ ఎంగ్ మీడియం స్కూల్ ఆడిటోరియంలో తమ బ్రాహ్మణ సమాజంలోని అన్ని వయసుల వారిని కలుపుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శ్రీ ఆర్.మురళి అధ్యక్షులు శ్రీ డి.నగేష్ మరియు అతని డైనమిక్ టీం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంతో ఆసక్తి కనబరిచారు. ఈ వేడుకకు వారి గౌరవ అతిథిగా హాజరుకావడం నా అదృష్టం.




## వాయిస్ ఆఫ్ జంబోరీ

వాయిస్ ఆఫ్ జాంబోరీ, 18వ జాతీయ జంబోరీలో భారత్ స్కౌట్స్ & గైడ్స్, న[illegible]క్వార్టర్స్ ప్రవేశపెట్టిన కొత్త కాన్సెప్ట్, జంబోరీ యొక్క ప్రత్యక్ష ప్రసారం కోసం భారతదేశం నలుమూలల నుండి వచ్చిన డైనమిక్ మరియు అత్యంత ప్రతిభావంతులైన యువ వాలంటీర్ల బృందంతో కూడిన మీడియా బృందం ద్వారా. SriR.K.కౌషిక్ డైరెక్టర్ నాయకత్వంలో Ms దర్శన పావస్కర్ JD (గైడ్), Sri B.రమేష్ Sr.LT (స్కౌట్) & NHQకి చెందిన Sri జీత్ ఘోష్ IT నిపుణుడు, కల నిజమైంది. క్యాప్చర్ చేయబడిన మొత్తం జాంబోరీని ఇప్పుడు YOU TUBE ద్వారా చూడవచ్చు. అందరికీ వందనాలు. జోధ్‌పూర్ స్కౌట్ జంబోరీ, భారతదేశం మరియు విదేశాల నుండి 40000 మంది గుమిగూడారు. నేను ప్రెస్ ఎన్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా ఉన్నాను.





## సంధ్యా రాజ్ - గార్డెనింగ్ పోటీలో 1వ బహుమతి

దేశీయ తోటపని పోటీలో శ్రీమతి సంధ్యా రాజ్ విజేతగా వక్త మంచ్ నిర్వాహకులు ప్రకటించారు.
రాయ్‌పూర్ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మా కమ్యూనిటీకి చెందిన చాలా చురుకైన మరియు ఆల్-రౌండర్ లేడీ తనని తాను విశాల వేదికపై ఉంచడం ద్వారా AISKA గర్వపడేలా చేసింది.



लॉन के गार्डन में स्ट्रॉबेरी और अंगूर

संध्या राज वर्किंग वुमन होने के साथ अपने घर के लॉन गार्डन की देखभाल करती हैं। इन्होंने 10 वैरायटी का गुलाब पौधा लगाया है, जिसमें अनेक गुलाब खास है। इनके घर ब्रम्ह कमल का फूल खिलता है, जो रेयर फ्लावर की कैटेगरी में आता है। कहा जाता है कि ब्रम्ह कमल का फूल 12 साल में एक बार सिर्फ 4 घंटे के लिए खिलता है, जो रात 12 बजे खिलता है और सुबह होते ही मुरझा जाता है। इन्होंने अंगूर, स्ट्रॉबेरी भी लगाया है। वक्ता मंच की प्रतियोगिता में इन्हें फर्स्ट प्राइज मिला।

## ఏఏఆర్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి మిలన్

ఆంధ్రా Assn రాయ్‌పూర్ జనవరి 21న సంక్రాంతి మిలన్‌ను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, హల్దీ కుం కమ్ షేరింగ్, వివిధ పోటీలతో సముచిత రీతిలో జరుపుకుంది. శ్రీమతి సంధ్యా రాజ్ కార్యక్రమానికి శ్రీమతి హరిత మరియు శ్రీమతి జి. శిరీష చక్కగా సహకరించారు. శ్రీమతి వరలక్ష్మి, భారతీయ శాస్త్రీయ నృత్య ఐకాన్ మరియు ఆమె బృందం విదేశాలలో వారి అద్భుతమైన ప్రదర్శనకు సత్కరించింది. AAR యొక్క మహిళా విభాగం బృందం సమన్వయం చేసింది.





## హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో లీడర్‌షిప్ కాన్ఫరెన్స్‌కు నామినేట్ అయిన శ్యామ్ పాత్రో



Harvard Business School | Executive Education

Sincerely,

శ్రీమతి రాజకుమారి పాత్రో ,కీ.శే. వై. స. ఎన్. పాత్రో కుమారుడు శ్రీ శ్యామ్ పాత్రో , ఇన్‌క్లూజివ్ ఫైనాన్స్‌లో వ్యూహాత్మక నాయకత్వ సమావేశానికి హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ద్వారా ఆహ్వానించబడినారు. ఈ కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా సమ్మిళిత ఫైనాన్స్ లీడర్‌ల తదుపరి తరాన్ని రూపొందించడం మరియు వ్యాపార వ్యూహం మరియు నిర్వహణలో అగ్రగామి.

శ్రీ శ్యామ్ 2019లో దుబాయ్‌లోని గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లో "అత్యుత్తమ నాయకత్వ అవార్డు"గా రివార్డ్ అందుకున్నారు. ఫ్రాంక్లిన్ కోవే, సర్టిఫైడ్ SPM ద్వారా ధృవీకరించబడ్డారు కూడా. మైక్రోక్రెడిట్ అల్గారిథమ్‌ల ఆధారంగా డిజిటల్ చెల్లింపులు మరియు క్రెడిట్ రిస్క్ స్కోర్‌పై అతని అసాధారణమైన పనికి "ట్రైల్‌బ్లేజర్" అనే బిరుదు సంపాదించారు. అతను జి. పీ. టి. డబ్ల్యూ.(పని చేయడానికి గొప్ప స్థలాలు) సర్టిఫికేషన్ తన కంపెనీ కి సాధించారు.శ్రీ శ్యామ్ పాత్రో కు 'లేఖ"అభినందనలు .



# సౌభ్రాతృత్వ పుట — ఏ ఐ పి ఎస్ కే ఏ

## 'వనిత-వేదిక'లో వాట్సప్ కార్యక్రమాలు

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ వనితా వేదిక ప్రతి రోజు ఒక కొత్త కార్యక్రమంతో హల్చల్ చేస్తుంది. ప్రతిరోజూ ఒక కొత్త కార్య క్రమంలో మొదలవుతుంది. తెలుగు సాహిత్య కార్యక్రమాలే కాకుండా తెలుగులో పొడుపు కథలు, మెదడుకు మేత, చిత్ర కవితలు, ధర్మ సందేహాలు, ముగ్గులు, గృహాలంకరణ, వంటలు, ఫ్యాషన్ డిజైనింగ్, పాటలు, సంగీతం వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. సభ్యులు పోటీ పడి ఉత్సాహంగా, ఉల్లాసంగా ఈ కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం. పాల్గొనడానికి కాదు ఈ కార్యక్రమాలన్నీ వీక్షించడానికి కూడా సభ్యులందరూ ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఎంత మంచి కార్యక్రమాల్ని శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు గారు అంకితభావంతో నిర్వహిస్తున్నారు. అందులో కొన్ని కార్యక్రమాల్ని 'లేఖ' మీతో పంచుకుంటుంది.

### మ దటి కార్యక్రమం : ఘంటసాల పాటలు. తేదీ: 8-1-2023




తేటతేట తెలుగులా
చిత్రం:ప్రేమనగర్
రచన: ఆత్రేయ
సంగీతం:K.V.మహదేవన్
2 ఈ నల్లని రాళ్ళలో ఏ కన్నులు దాగెనో
చిత్రం:అమరశిల్పి జక్కన్న
రచన: సి.నారాయణరెడ్డి
సంగీతం:s.రాజేశ్వరరావు
3.నిన్న లేని అందమేదో
చిత్రం:పూజాఫలం
రచన:సి.నారాయణరెడ్డి
సంగీతం:s.రాజేశ్వరావు
4.ఘనాఘన సుందరా
చిత్రం:భక్తతుకారాం
రచన:దేవులపల్లి కృష్ణశాస్త్రి
సంగీతం: ఆదినారాయణ రావు
5 మౌనముగా నీ మనసు పాడిన
చిత్రం:గుండమ్మకథ
రచన:పింగళి నాగేంద్రరావు
సంగీతం:ఘంటసాల

*పాల్గొన్నవారు:*
***శ్రీమతి విజయ కుమారి***

### రెండవ కార్యక్రమం: పొడుపు కథలు. తేదీ: 9-1-2023

| | | | |
|---|---|---|---|
| సందు కాని సందు | = | ఏది? | (వసందు) |
| జాబు కాని జాబు | = | ఏది? | (పంజాబు) |
| నత్త కాని నత్త | = | ఏది? | (మేనత్త) |
| టూరు కాని టూరు | = | ఏది? | (గుంటూరు) |
| దేహం కాని దేహం | = | ఏది? | (సందేహం) |
| దారం కాని దారం | = | ఏది? | (మందారం) |
| జారు కాని జారు | = | ఏది? | (బజారు) |
| తార కాని తార | = | ఏది? | (సితార) |
| శిక్ష కాని శిక్ష | = | ఏది? | (బాలశిక్ష ) |
| నగలు కాని నగలు | = | ఏది? | (సెనగలు) |
| హారం కాని హారం | = | ఏది? | (ఆహారం) |
| గోళం కాని గోళం | = | ఏది? | (గందరగోళం) |
| వరి కాని వరి | = | ఏది? | (గోదావరి) |
| దానము కాని దానం | = | ఏది? | (మైదానం) |
| నారి కాని నారి | = | ఏది? | (పిసినారి) |
| సందు కాని సందు | = | ఏది? | (వసందు) |
| పేరు కాని పేరు | = | ఏది? | (కాసులపేరు) |
| రాయి కాని రాయి | = | ఏది? | (పావురాయి) |
| జాబు కాని జాబు | = | ఏది? | (పంజాబు) |

*-పాల్గొన్నవారు:*
***శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి రాగచంద్రిక, శ్రీమతి విజయ కుమారి, శ్రీమతి లక్ష్మీ విజయ, శ్రీమతి అనురాధ***

### మూడవ కార్యక్రమం: చిత్రంలోని వస్తువుల పేర్లు రాయాలి. తేదీ: 11-1-2023




### ఐదవ కార్యక్రమం: దత్త పది. తేదీ: 10-1-2023

**నేటి దత్తపది**
**మత్తు పొత్తు సొత్తు గుత్తు**

సంతకీ వెళ్ళాను నా (సొత్తు)
పట్టుకొని అక్కడ ద్రాక్షపల్ల
(గుత్తు) లు మొక్క జొన్న
(పొత్తు) లు రకరకాల
(మత్తు) పానీయములు
అమ్ముతున్నారు నాకు
కావలసినవి తీసుకొని
ఇంటికి వచ్చాను.

*-పాల్గొన్నవారు: శ్రీమతి విజయ*

### నాలుగవ కార్యక్రమం: చిత్ర కవితలు. తేదీ: 6-1-2023




చిన్నతనం నుండే అలవడింది బాధ్యత ఏంతో ఓర్పుతో పెద్ద అన్నయ్య చిట్టి రాముడికి బుజ్జగిస్తూ , అమ్మ నాన్న తొందరగా వచ్చేస్తారు నీ కోసం అన్ని తీసుకు వస్తారు ఊరుకో నాన్న.పక్కనే ఉన్న చిన్ని తమ్ముడు ఈ మాటలు వింటూ తనకి అన్నయ్య ఉన్నాడని ధైర్యం తో మనసుకి నచ్చ చెబుతున్నాడు .పెద్ద కుటుంబాలలో పిల్లలకి ఇంటిలో అందరికంటే పెద్ద పిల్లాడికి ఎవరు నేర్పించకుండానే బాధ్యత అలవాటవుతుంది .సింగల్ చైల్డ్ ఉన్న కుటుంబాలలో ఈ అలవాట్లు రావడం కొంచెం కష్టమే.

***-శ్రీమతి బెహరా శ్రీదేవి***
***ఇతరులు:***
***శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి రమా సత్య దేవి, శ్రీమతి లక్ష్మీ విజయ, శ్రీమతి విజయ కుమారి***

### ఆరవ కార్యక్రమం: శని సింగనాపూర్ ప్రాముఖ్యత. తేదీ: 10-1-2023

**శని సింగనాపూర్ ఏ రాష్ట్రంలో ఉంది? ఏ జిల్లాలో ఉంది? ఆ ఊరి ప్రాముఖ్యత ఏమిటి?**

శని శింగినా పురము మహారాష్ట్ర లో వున్నది.ఆహమందాబాధ్ కు షిర్డీ కి మధ్యన పడుతుంది. మేము షిర్డీ నుండి ఆటో మీద వెళ్ళాము. అక్కడ పురుషులకు మాత్రమే ప్రవేశము. స్త్రీలు దూరం నుండి తిలకించేందుకు సౌకర్యాలు ఉన్నాయి.
శని గ్రహము నుండి విడి వడి నేల.పై కి వచ్చింది ఒక భాగం. వచ్చినపుడు నేలలో పూడుకు పోయిందట. పూజలు లేక వున్న ఆభాగాన్ని శని తండ్రి ఏమధర్మ రాజు చింతించి ఆ దేసపు రాజు స్వప్నము న ఆ ప్రదేశము చూపించాడట. ఇలా 3రోజులు ఒకేరక మైన స్వప్నం రావటం తో రాజు గారు స్వప్నం లో వచ్చిన దారిని గుర్తు చేసుకుంటూ... ఆ ప్రదేశానికి వెళ్లి ,అక్కడ త్రవ్వ గా నల్లని సగము విరిగిన నున్నటి రాయి 5అడుగులతో కనిపించిందట. అప్పుడు సూర్య భగవానుడు కిరణాలతో ఒక మెరుపు వచ్చి ధగ ధగ మెరిసే ట్లు చేసిందట. అది శని.గృహము నుండి విడి వడి నేల పై కి.వచ్చిందని, దాని కి తగిన స్థలము నిర్ణ యించేదనని సాక్షాత్తు శని మహారాజ్ రాజు గారి స్వప్నము న చెప్పారట.
ఆ విగ్రహాన్ని రథము మీద వూరేగించుతూ ..తీసుకొని వెళ్ళి తుంటే... శింగి నా పురము న ఇపుడు.కొలువైన చోటున రథం ఆగి పోయి మరి కదల లేదట. అప్పుడు రాజు.అక్కడ స్థాపితం చేసి పూజలు నిర్వహించారట. పైన కప్పు గా గోపురం కట్ట దలచారట. స్వామి వాద్దన్నారట. ఆ విగ్రహాన్ని దొంగిలించా ని పర రాజులు పరయత్నిస్తే.... వారిని.పోలి మేర దాటనివ్వ కుండా భందించారట స్వామి. అప్పటి నుండి.అక్కడ దొంగతనాలు చేసిన వారు పోలోమీర దాటి.పోలీరని తెలిసింది. దొంగలు దోచలేరని తెలిసి ఆ గ్రామ ప్రజలు ఇండ్లకు తలుపులు పెట్టు కోవడం మానేశారు.
నాకు అక్కడ వున్న.పాత వృద్ధ పండితులు వివరించింది మీకు వివరించాను.
మా సంచి అక్కడ మార్చి పోయేం. కానీ! వడిలిన చోటున వుంది అశ్చేర్యే పోయాం. ఇదండీ శని శింగిన పురం గాథ నాకు తెలిసింది తెలిపాను.

***. ఇట్లు డబ్బీర రమా సత్యా దేవి***
***ఇతరులు:***
***శ్రీమతి విజయ కుమారి, శ్రీమతి అనురాధ, శ్రీమతి రాగచంద్రిక, శ్రీమతి రాజేశ్వరి***

# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## జటని శిష్టకరణ సమాజం వార్షిక వేడుక

ఖుర్దా రోడ్, ఒడిశా లో జటని శిష్టకరణ సమాజం వార్షిక వేడుకలు జరిగాయి. అందులో శ్రీ రఘుపాత్రుని భీమారావు దంపతులని తదితరులు ని ఘనముగ సన్మానించారు.






## నాగ్‌పూర్ సమావేశంలో ఐక్యవేదిక చత్తీస్‌గఢ్ సభ్యులు





శిష్టకరణం అసోసియేషన్, నాగ్‌పూర్, మహారాష్ట్ర 22.01.2023న మోతీ బాగ్, నాగ్‌పూర్‌లోని కళా మందిర్‌లో జరుపుకున్న సంక్రాంతి సమావేశానికి శిష్టకరణం ఐక్యవేదిక సభ్యులు మరియు ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎన్. మహేశ్వర్, సెక్రటరీ శ్రీ లంబురు శ్రీనివాస మరియు ఆయన సతీమణి శ్రీమతి ఎల్.సమత శ్రీనివాస హాజరయ్యారు.

శిష్టకరణం మహిళలచే పసుపు-కుంకుమ కార్యక్రమం అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటలు నిర్వహించారు.

ఛత్తీసగఢ్ నుంచి ప్రత్యేక అతిథులుగా వచ్చిన వీరిని మహారాష్ట్ర శిష్టకరణ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు సన్మానించగా, దీనికి ప్రతిగా ఛత్తీస్గఢ్ శిష్టకరణం అధ్యక్షులు శ్రీ ఎన్.మహేశ్వర్, కార్యదర్శి శ్రీ లంబూరు శ్రీనివాస నాగపూర్ జిల్లా అధ్యక్షులు శ్రీ డి.కృష్ణ కుమార్, కార్యదర్శి శ్రీ రమేష్ పట్నాయక్, శ్రీ పి.శ్రీనివాస్ రావు, శ్రీ వి.ఎం.ఎం పట్నాయక్, శ్రీ జి.ఎన్.పట్నాయక్, శ్రీ ఎస్.కె.ఎం.పట్నాయక్ మరియు శ్రీ ఎస్.ఎం.ఎస్.మూర్తి (ప్రసాద్) లను సత్కరించారు.



## మహారాష్ట్ర నాగపూర్ అసోసియేషన్ వార్షిక సమావేశం

శిష్టకరణం అసోసియేషన్, నాగ్‌పూర్, మహారాష్ట్ర 22.01.2023న నాగ్‌పూర్‌లోని మోతీ బాగ్‌లోని కళా మందిర్‌లో సంక్రాంతి సమావేశాన్ని జరుపుకున్నారు.

కార్యక్రమం యొక్క ముఖ్యాంశాలు:

1. డయాస్ పై ముఖ్య అతిథులు శ్రీమతి మరియు శ్రీ శ్రీనివాస్ రఘుపాత్రో సమక్షంలో కార్యదర్శి శ్రీ రమేష్ పట్నాయక్, అధ్యక్షులు శ్రీ డి. కృష్ణ కుమార్‌ఈ సమావేశాన్ని నిర్వహించారు.



2. శ్రీ వి.ఎం.ఎం. పట్నాయక్ చేతులమీదుగా బాలాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



3. భిలాయిలోని సి.జి. శిష్టకరణం అసోసియేషన్ నుండి గౌరవ అతిథులు శ్రీమతి సమతా పట్నాయక్, శ్రీ లంబూరు శ్రీనివాస పట్నాయక్ మరియు శ్రీ మహేశ్వర్ లకు సాదర స్వాగతం.





4. నాగ్ పూర్ సెంట్రల్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గా 31.12.2022న పదవీ విరమణ చేసిన శ్రీమతి మరియు శ్రీ శ్రీనివాస్ రాఘవరావును నాగ్ పూర్ అధ్యక్షులు మరియు కార్యదర్శి చేతులమీదుగా సత్కారం.



5. కుమారి బర్షా పట్నాయక్, ఎన్జీవో గ్రూప్ లీడర్, నాగ్పూర్ కు సత్కరించారు





6. ఈ కార్యక్రమానికి శిష్టకరణం అసోసియేషన్ నాగ్ పూర్ కోశాధికారి పి. శ్రీనివాస్ పట్నాయక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



7. నాగ్ పూర్ కు చెందిన శ్రీమతి పూజా పట్నాయక్ స్వాగత గీతాన్ని ఆలపించారు.



8. కుమారి ఎస్. పట్నాయక్ పాటలు, ఎల్.శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ మహేశ్వర్ పాటలు.

9. ఈ కార్యక్రమానికి శిష్టకరణం సంఘం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



10. లేడీస్ మ్యూజికల్ ఛైర్స్ నిర్వహించగా, భిలాయ్ కు చెందిన శ్రీమతి సమతా శ్రీనివాస్ పట్నాయక్ బహుమతులు ప్రదానం చేశారు. విజేత - కుమారి పూర్వ పట్నాయక్ - శ్రీ అశోక్ పట్నాయక్ కుమార్తె; రన్నర్ - శ్రీమతి డబ్బిరు లతా - శ్రీ కృష్ణ కుమార్ సతీమణి.







11. హల్దీ-కుంకుమ కార్యక్రమం.

12. సభ్యుల నృత్యం, ఆ తర్వాత విందు.



శ్రీ రమేష్ పట్నాయక్ ఇచ్చిన ఓట్ ఆఫ్ థాంక్స్ తో కార్యక్రమ ముగించారు.

## డా. భీమారావు కు 53, 54 వ సన్మానాలు

6 జనవరి 2023న భారతదేశంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమపై జాతీయ సదస్సు సందర్భంగా డాక్టర్ భీమారావుకు మొదటి సన్మానం జరిగింది. ఇది అతని 53వ సత్కారం. తదనంతరం, 21 జనవరి 2023న నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ మెటలర్జిస్ట్స్ సందర్భంగా దుర్గాపూర్‌లో మెటలర్జిస్ట్స్ ఆఫ్ ఇండియా ద్వారా అతని 54వ సత్కారం జరిగింది.



# కలం స్నేహితులు

## "హరివిల్లు కవీశ్వర"గా విష్ణు మహంతి మోహన్

భద్రాచలం లో ఉపాధ్యాయులుగా నా శ్రీ విష్ణుమహంతి తారక రామ మోహన్, ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి వ్యాపించి లాక్ డౌన్ అమలులో ఉన్న సమయంలో, విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మిత్రులతో కలిసి భద్రాద్రి సాహితీ వేదికను స్థాపించి హరివిల్లు అనే లఘు కవితా ప్రక్రియ సృష్టించి కవితలు రాయించారు. ఇంకా రాయిస్తూనే ఉన్నారు. ప్రక్రియ ప్రారంభం నుంచి ఆగకుండా 14-01-2023 వరకూ 1000 హరివిల్లు కవితలు పూర్తి చేసిన శుభసందర్భంలో హరివిల్లు కవీశ్వర బిరుదు అందుకోవడం జరిగింది.







ధనుర్మాసం సందర్భంగా భద్రాచలం రామయ్య పై 'భద్రమును గలిగించు భద్రాద్రి రామా' అనే మకుటంతో రోజుకొక కవిత చొప్పున 14-01-2023 నాటికి 30 కవితలు పూర్తి చేయడమైనది. ఈ సందర్భంగా శ్రీ విష్ణుమహంతి మోహన్ సాహితీ కవిసంగమం-కరీంనగరం వారు పంపిన ప్రశంసాపత్రం.

## చిత్ర కవితలు






కలాం స్నేహితులు వాట్సప్ గ్రూప్ సభ్యులను, వారానికి ఒకసారి, ఇచ్చిన చిత్రాలపై వ్యక్తిగత మినీ కవితలను అర్థవంతమైన పదాలతో, 10 పంక్తులకు మించకుండా రాయాలని కోరడం జరుగుతుంది.

*గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృందం, కలం స్నేహితులు కళావేదిక*

## ఉగాది కథల పోటీ


విశాఖ సంస్కృతి

VISAKHASAMSKRUTHI TELUGU MONTHLY MAGAZINE

విశాఖ సంస్కృతి ఉగాది కథల పోటీ

రూ. 4,000

రూ. 3,000

రూ. 2,000

విశాఖ సంస్కృతి తెలుగు మాసపత్రిక ఉగాది కథల పోటీని ప్రకటించింది.

మీ కథలు చేరాల్సిన ఆఖరుతేది 28-2-2023. మంచి కథ రాసి పంపండి. పోటీలో బహుమతి గెలవండి.

ప్రథమ బహుమతి రూ. 4,000; ద్వితీయ బహువతి రూ. 3,000; తృతీయ బహుమతి రూ. 2,000; మరో తొమ్మిది మందికి రూ.500 చప్పున కన్సొలేషన్ బహుమతులు.

*- సదాశివుని లక్ష్మణ్ రావు*

## శ్రీ బలివాడ సత్యారావు తో కలం స్నేహితుల ఆత్మీయ కలయిక



కవి, వివిధ చిత్రాలకు తన కలంతో రచనలు చేసిన కలం స్నేహితుల సన్నిహితుడు శ్రీ బాసంగి సురేష్ కుమార్, భాష పై ఉండే మక్కువతో, "కలం స్నేహితులు" వ్యవస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు ని మర్యాదపూర్వకంగా బాసంగి తిరుపతి రావు తో కలిసి, తను ప్రచురించిన కవితలు అన్నిటిని కవీత్కరించి, వెలుగులోకి తీసుకొచ్చి సమాజ హితానికి దోహదకారైన తన రచనలను, రచించిన ముద్రించిన పుస్తకాన్ని అందజేసిరి. మరియు శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ కరకవలస గౌరీప్రసాదరావు కు అందజేయమని చెప్పారు. ఆ విధంగా శ్రీ సత్య రావు గారు అందచేయడమైనది.



హైదరాబాద్ నుండి సంక్రాతి కి వచ్చిన శ్రీ దశమంత్రి నరేష్ శ్రీ బలివాడ సత్య రావు గృహం లో మర్యాద పూర్వకముగా శ్రీ సత్య రావు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్ ను కలిసి సమాజ కులాభివృధికి వివిధ అంశాలు చర్చించడం జరిగింది.



అఖిల భారత శిష్టకరణ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ డబ్బీరు కృష్ణ రావు గారు కు ఫోన్ చేసి 11.12. ఫిబ్రవరి జరిగే అల్ ఇండియా అసోసియేషన్ మీటింగ్ కు అతిధిగా ఆహ్వానించారు అని తెలిపారు.

## సహృదయ సాహితి సంస్థ కవిసమ్మేళనం లో మన కవులు

సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో విశాఖ ప్రిజమ్ కళాశాలలో జరిగిన కవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా శ్రీ వేదుల సుభ్రమణ్య శాస్త్రీ ప్రసంగించారు. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ సహృదయ సాహితి సంస్థ 42 ఏళ్లుగా సాహిత్యసేవ చేస్తూ, తెలుగు సాహిత్యానికి, కవులకు ఒకఅధ్యయన కేంద్రంగా, ఎందరో కవులకు మార్గదర్శకంగా విలసిల్లుతోందన్నారు.

ఈ కవి సమ్మేళనంలో పాల్గొని తమ కవితలు చదివి వినిపించిన మన శిష్టకరణ కవులు శ్రీ రామతాత (పట్నాయకుని రామకృష్ణారావు), శ్రీ తుంబలి పట్టాభిరామయ్య పట్నాయక్, శ్రీ కుప్పిలి భీమేశ్వర రావు మరియు సహృదయసాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, వారి సంస్థ ద్వారా మనవారిని ప్రోత్సహించడం అభినందనీయం. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సౌమ్య |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | కె.హేమ సుందర్ రావు |
| గోత్రం | ఉలిశెట్టిర |
| పుట్టిన తేది | 12-Jun-1998 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి TCS |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | విజయనగరం, శ్రీకాకుళం, వైజాగ్ |

| | |
|---|---|
| పేరు | మల్లిక |
| ఇంటిపేరు | బలగ |
| తండ్రి పేరు | బి.మనోహర్ |
| గోత్రం | భరద్వాజస |
| పుట్టిన తేది | 2-Apr-1992 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | బి. టెక్, జాబ్ లేదా బిస్సినెస్, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | సునీత |
| ఇంటిపేరు | డబ్బీరు |
| తండ్రి పేరు | మురళీ మోహన్ రావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 28-Nov-1976 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి యాక్సెంచర్ |
| పనిచేసే స్థలం | పూణే |
| విద్యార్హత | CA |
| ప్రాధాన్యత | 2 వ వివాహం, వైజాగ్, నాగ్‌పూర్, పాన్-ఇండియా |



| | |
|---|---|
| పేరు | లీలా గణేష్ |
| ఇంటిపేరు | బగ్గం |
| తండ్రి పేరు | బి.మధుసూధనరావు |
| గోత్రం | వాల్మీకి |
| పుట్టిన తేది | 11-May-1994 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వం. సేవ SBI |
| పనిచేసే స్థలం | సూర్యాపెట్, తెలంగాణ |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్ తప్ప, ఏదైనా డిగ్రీ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | నిఖిల్ |
| ఇంటిపేరు | పాచిపెంట |
| తండ్రి పేరు | పి.రమణమూర్తి |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 20-Apr-1991 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి సంరక్షణ ఆరోగ్య బీమా |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | ITI |
| ప్రాధాన్యత | 10 క్లాస్, పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | సంతోష్ ప్రవీణ్ |
| ఇంటిపేరు | రెగులవలస |
| తండ్రి పేరు | రామమోహన్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 8-Aug-1992 |
| నక్షత్రం | శ్లేష |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి VIPRO |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాంప్రదాయ కుటుంబం, |

| | |
|---|---|
| పేరు | నరసింహ మూర్తి |
| ఇంటిపేరు | శేఖరమంత్రి |
| తండ్రి పేరు | ఎస్.నర్సింగరావు |
| గోత్రం | వాగ్లీషా |
| పుట్టిన తేది | 28-Jul-1982 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి బ్రాండిట్ దుస్తులు కో. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | 10 క్లాస్, పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | తేజేశ్వరావు |
| ఇంటిపేరు | తలసముద్రం |
| తండ్రి పేరు | టి.సత్యనారాయణ |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 24-May-1994 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 6' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి పత్రా |
| పనిచేసే స్థలం | విజాగ్, ఎపి |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఇంటర్ పైన ఏదైనా, హైదరాబాద్, వైజాగ్, |

## మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ శేఖరమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## 'యాషి హోమ్ బేకర్స్' డిజైనర్ కేకులు


















గుజరాత్ లో నివసిస్తున్న శ్రీమతి ఆత్మజా పట్నాయక్ ప్రయాణాన్ని 'లేఖ' పంచుకుంటుంది. కోవిడ్ లాక్డౌన్ సమయంలో కేవలం ఒక అభిరుచిగా ప్రారంభించినా, ఆమె స్నేహితులు హోమ్ బేకరీని ప్రారంభించాలని సూచించారు. ఆ సూచన మేరకు యాషి హోమ్ బేకర్స్ పేరుతో ప్రారంభించిన ఆమె ఇప్పుడు సొంతంగా కేఫ్ ను ప్రారంభించాలని యోచిస్తోంది. ఎమ్మెస్సీ, బీఈడీ, డిప్లొమా ఇన్ మెకానికల్, పీజీడీసీఏ ఉత్తీర్ణులైంది. శ్రీ సాహిని రాజశేఖర రావు సతీమణి అయిన ఈమెకు యోషిత, ఇషాలీ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె అత్తమామలు స్వర్గీయ శ్రీ సాహిని మణిభూషణ్ రావు, శ్రీమతి సాహిని సరోజినీ దేవి. ఈమె తల్లిదండ్రులు శ్రీ ఉరిటి రామకృష్ణ పట్నాయక్ మరియు శ్రీమతి యు.పద్మజా పట్నాయక్.



వివిధ రకాల కేకుల శైలులను ఇక్కడ ప్రదర్శించడమైనది: న్యూ ఇయర్ కేకులు, థీమ్ ఆధారిత కేకులు, సిగ్నేచర్ కేకులు, ఫాండెంట్ కేకులు, రస్మలై కేకులు, ట్రఫుల్ కేకులు, చాక్లెట్ కేకులు మొదలైనవి.

















# ఆరోగ్యమస్తు

## బొజ్జని తగ్గించే 'సజ్జలు'

సజ్జల్ని తెలుగులో గంటెలు అనికూడా అంటారు. ఇంగ్లీషు వాళ్ళు సజ్జల్ని 'బాడీ బిల్డింగ్ సీడ్స్' అని పిలవడాన్ని బట్టి ఈ ధాన్యం ప్రాముఖ్యత అర్థం అవుతోంది. సజ్జలు దేహదారుఢ్యానికి, ధాతు వృద్ధికీ, శక్తికీ



ఉపయోగపడే ధాన్యాలలో ప్రముఖమైనవని దీని వం. ◌రస్తుతానికి చవకగానే దొరుకుతున్నాయి. అందుకని సజ్జలతో రకరకాల ఆహార పదార్థాలు తయారుచేసుకొని తినటం ప్రత్యేకంగా అలవరచు కోవాలన్నమాట!

మొలకెత్తిన తర్వాత ఎండబెట్టి వేయించిన ధాన్యపు పిండిని 'మాల్ట్' అంటారు. సజ్జలు తడిపి మూటగట్టి, మొలకలొచ్చిన తరువాత ఎండించి, లైట్ గా వేయించి మరపట్టించుకొన్న 'సజ్జ మాల్ట్'లో ఎక్కువ జీవనీయ విలువలు ఉంటాయి. విటమిన్లు, మినరల్స్ ప్రొటీన్లు ఎక్కువగానూ, కేలరీలు తకువగానూ ఉండే 'సజ్జ మాల్ట్' ఎక్కువ ప్రయోజనకారి అని మనం గుర్తించాలి. మొలకెత్తిన తరువాత సజ్జల్లో ప్రొటీను అనేక రెట్లు వృద్ధి చెందుతుంది. అందుకని మొలకెత్తిన సజ్జల వాడకమే శ్రేష్ఠం. బియ్యప్పిండితోనూ, గోధుమపిండితోనూ చేసుకునే వంటకాలన్నింటిని సజ్జ పిండితో కూడా చేసుకోవచ్చు.



పెసలు సజ్జలు కలిపి నానబెట్టి రుబ్బి పెసరట్టు వేసుకొని తినండి. ఆరోగ్యానికీ రుచికీ జీర్ణ శక్తికీ అన్నింటికీ ంచిది. ఇలా మనం అనేక వంటకాలను ఆలోచించి తయారు చేసుకోగలగాలి. సజ్జప్పాలు అంటే సజ్జ పిండితో చేసే భక్ష్యాలే! కానీ మనం మైదాపిండి, బొంబాయిరవ్వలతో చేస్తున్నాం. పేరుమాత్రం అదే గాని గుణాలు వ్యతిరేకంగా ఉంటాయి కదా.

సజ్జ బూరెలు, సజ్జ గారెలు, సజ్జ చక్కిలాలు, సజ్జ చేకోడిలూ అన్నీ సజ్జ పిండితో చేసుకోవచ్చు. సజ్జపాయసం, సజ్జజావతో చేసిన సూపు తేలికగా అరిగేవిగా ఉంటాయి. ఉప్మాని బొంబాయి రవ్వతో మాత్రమే చెసేదనుకో నవసరంలేదు. మొలకెత్తిన సజ్జల రవ్వతో ఉప్మా చేసి పిల్లలకు పెట్టండి. మళ్ళీ మళ్ళి అడిగి తింటారు. ఉప్మాకు ఆ రుచి కరివేపాకు, అల్లం తాలింపులవలన వస్తోంది. బొంబాయి రవ్వ వలన కాదు.

మినప్పిండి రుబ్బిన తరువాత అందులో సజ్జపిండిని కలిపితే పలుచని ఆ పిండి గట్టి పడుతుంది. దానితో గారెలు వేసుకొంటే నూనె పీల్చకుండా కమ్మని ఆరోగ్యకరమైన గారెలు తయారవుతాయి. సజ్జపిండి గోధుమ పిండి చెరిసగం కలిపి, సజ్జ రొట్టెలు, సజ్జ చపాతీలు, సజ్జ పూరీలు చేసుకోవచ్చుకూడా! సజ్జల్లో ప్రొటీను, రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఈ రెండింటినీ కలిపి వాడుకొంటే వరి అన్నానికి నిజమైన ప్రత్యామ్నాయాన్ని ఆరోగ్యవంతంగా శరీరానికి అందించగలుగుతాం. రెండూ మొలకెత్తించటానికి అనువుగా ఉండే ధాన్యాలే! మొలకెత్తిన ధాన్యం మరింత తేలికగా అరుగుతాయి!

సజ్జల్ని పశు పక్ష్యాదులకే కాదు, పిల్లాజెల్లలక్కూడా పెట్టదగినవని మనం గుర్తించాలి.

డైటింగ్ చేసే వారికో సూచన! స్థూలకాయం, అలాగే పెద్ద బొజ్జ తగ్గడానికి మొలకెత్తిన సజ్జలు గొప్ప ఆయుధాలని గుర్తించాలి.


*-సేకరణ -జె. వి. చంద్రబాబు*


## టీ- టైమ్ స్నాక్ స్వాప్స్





*- Shared By
Rashmi Shashank*

## కపాలభతి ప్రాణాయామం




***Try this! It helps relieve, Cold and Headache when it is mild, and we can avoid medication.***

*-Shared By
Vandana Adivishnu*

# సౌందర్యమస్తు

## మరో 5 సహజ సౌందర్య చిట్కాలు

**1) సహజ సాలిసిలిక్ యాసిడ్ ఎక్స్‌ఫోలియేషన్**

సాలిసిలిక్ యాసిడ్ ఉత్తమ స్కిన్ ఎక్స్‌ఫోలియేటర్లలో ఒకటి, ఎందుకంటే ఇది మొటిమలను సమర్థవంతంగా నయం చేస్తుంది, చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది మరియు రంధ్రాలను అన్‌క్లాగ్ చేస్తుంది. ఈ ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్ ద్రాక్షపండులో కూడా ఉంటుంది. ద్రాక్షపండ్లలో విటమిన్ ఎ & సి పుష్కలంగా ఉంటాయి మరియు మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. ఈ పండు యొక్క పొరతో స్క్రబ్‌ను తయారు చేయడం వల్ల ముఖం మీద మొటిమలు మరియు వీపు & ఛాతీపై ఏర్పడే పగుళ్లను తొలగించడంలో సహాయపడుతుంది. మరిన్ని బ్రేక్‌అవుట్‌లకు కారణం కాకుండా. షాంపూ నురుగును మరింత మెరుగ్గా చేయడానికి & స్కాల్ప్‌ను పూర్తిగా



శుభ్రపరచడానికి అదే హ్యాక్‌ని ఉపయోగించవచ్చు, అయినప్పటికీ దీనిని తప్పనిసరిగా కండీషనర్‌తో అనుసరించాలి.

చిట్కా: టూత్‌పేస్ట్ & టూత్ బ్రష్‌పై చిటికెడు బేకింగ్ సోడా దంతాలను శుభ్రపరచడానికి మరియు తెల్లగా చేయడానికి సహాయపడుతుంది. ఈ హ్యాక్‌ని వారానికి ఒకసారి లేదా అంతకంటే తక్కువ సార్లు ఉపయోగించండి.

**2) బేకింగ్ సోడా శుభ్రపరచండి**

బేకింగ్ సోడా అనేది మరొక వంటగది పదార్థం, ఇది నక్షత్ర ప్రక్షాళన కోసం చేస్తుంది. దానిలో 1/2 టీస్పూన్‌ను ఫేస్ వాష్‌కి జోడించడం ద్వారా మరింత క్షుణ్ణంగా శుభ్రపరచడం కోసం, ఎటువంటి బ్యాక్టీరియా మరింత విరిగిపోకుండా నివారించవచ్చు. షాంపూ నురుగును



మరింత మెరుగ్గా చేయడానికి & స్కాల్ప్‌ను పూర్తిగా శుభ్రపరచడానికి అదే హ్యాక్‌ని ఉపయోగించవచ్చు, అయినప్పటికీ దీనిని తప్పనిసరిగా కండీషనర్‌తో అనుసరించాలి.

చిట్కా: టూత్‌పేస్ట్ & టూత్ బ్రష్‌పై చిటికెడు బేకింగ్ సోడా దంతాలను శుభ్రపరచడానికి మరియు తెల్లగా చేయడానికి సహాయపడుతుంది. ఈ హ్యాక్‌ని వారానికి ఒకసారి లేదా అంతకంటే తక్కువ సార్లు ఉపయోగించండి.

**3) సీ సాల్ట్ హెయిర్ స్క్రబ్**

మీరు పొ చుండ్రుతో బాధపడుతుంటే, సహజమైన హెయిర్ స్క్రబ్ ఈ పరిస్థితిని దూరం చేయడంలో అద్భుతాలు చేస్తుంది. సముద్రపు ఉప్పు నెత్తిమీద చుండ్రు మరియు రేకులు పోగొట్టేలా చేస్తుంది. ఇది మితంగా మీ స్కాల్ప్‌కు మేలు చేసే అవసరమైన ఖనిజాలతో కూడా లోడ్ చేయబడింది.

మీ వెంట్రుకలను విడదీసి, బహిర్గతమైన తలపై సముద్రపు ఉప్పును చల్లుకోండి. ఉప్పును తడిగా ఉన్న



వేళ్లతో మీ తలకు మసాజ్ చేయండి. మీరు దురద ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేసిన తర్వాత, షాంపూ మరియు కండీషనర్‌తో మీ జుట్టును కడగడం కొనసాగించండి. మీకు తక్షణమే ఉపశమనం కలుగుతుంది.

చిట్కా: మీ జుట్టును కడగడానికి ముందు వెంటనే దీన్ని చేయండి మరియు కండీషనర్‌ను దాటవేయవద్దు.

**4) చియా సీడ్ జెల్ ఫేస్ మాస్క్**

చియా విత్తనాలు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి మరియు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం. ఇవి మీ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి మరియు మీరు ఈ పదార్థంతో DIY ఫేస్ ప్యాక్‌లను రూపొందించినట్లయితే మీరు వృద్ధాప్య వ్యతిరేక ప్రయోజనాలను పొందవచ్చు. చియా సీడ్ ఫేస్ ప్యాక్‌లు మంటను తగ్గించడానికి, చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి, మొటిమలను క్లియర్ చేయడానికి మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి సహాయపడతాయి.

ఒక గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె మరియు ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసి వాటిని 30 నిమిషాలు



నాననివ్వండి. పదార్థాలు కలపబడి, జెల్ అనుగుణ్యతను ఏర్పరచినట్లు మీరు గమనించవచ్చు. మీ ముఖానికి ప్యాక్‌ను వర్తించండి మరియు అది ఆరిపోయే వరకు సుమారు 20 నిమిషాలు అలాగే ఉంచండి. వృత్తాకార కదలికలలో మసాజ్ చేయడం ద్వారా నీటితో కడగాలి.

చిట్కా: ఆరోగ్యకరమైన చర్మం కోసం వారానికి ఒకసారి ఈ మాస్క్ ఉపయోగించండి.

**5) ACV టోనర్**

నిర్ణయించని వాతావరణం కారణంగా మీ చర్మం యొక్క pH అసమతుల్యతతో ఉంటే, దానిని అదుపులో ఉంచుకోవడానికి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను టోనర్‌గా ప్రయత్నించండి. మొటిమలు కలిగించే బ్యాక్టీరియాను



క్లియర్ చేస్తున్నప్పుడు ACV మీ చర్మం యొక్క pHని సమర్థవంతంగా సమతుల్యం చేస్తుంది. మూడు టేబుల్ స్పూన్ల ACVని ఒక కప్పు నీటిలో కలపండి మరియు స్ప్రే బాటిల్ లేదా సాధారణ సీసాలో నిల్వ చేయండి. శుభ్రమైన చర్మంపై దీన్ని ఉపయోగించండి.

చిట్కా: అదనపు ప్రయోజనాల కోసం ఈ టోనర్‌కి 10 చుక్కల లావెండర్ లేదా టీ ట్రీ ఎసెన్షియల్ ఆయిల్ జోడించండి.

-డి. శిల్పా పంచుకున్న చిట్కాలు

# భూగ్రహాన్ని కాపాడుదాం

## నీవు ఏమి చేయగలవు

నమస్తే, నాపేరు సుజీవ్, చెన్నై లో 6వ తరగతి చదువుతున్నాను.

ఒక సమస్యలో భాగం కావటం కన్నా, పరిష్కారం లో పాలుపంచు కోవటం ఉత్తమము అని నేను బలంగా విశ్వసిస్తాను. వాతావరణ కాలుష్యం ఇప్పుడు మనము ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య.

ఈ విషయంలో ప్రజల్లో ఎక్కువ శాతం మంది తమ వంతు చెయ్యాల్సిన పని మానేసి నేతలని బాధ్యులని చేసి విమర్శిస్తుంటారు. అది కొంతవరకు నిజమే కావచ్చు, కానీ నావరకు పరులపై నెపం నెట్టే ముందు నావంతు బాధ్యత నిర్వహించడానికి ప్రాధాన్యం ఇస్తాను.

పర్యావరణ పునరుద్ధరణ కోసం నేను రాసినది, చేస్తోంది మీ కోసం,

పర్యావరణ పునరుద్ధరణ అంటే ?

వందలాది సంవత్సరాలు గా, పలువిధాల చేసిన ప్రకృతి విధ్వంసం కారణం గా ఈ రోజు మనం అనుభవిస్తున్న పర్యావరణ విపత్తు నివారణా ప్రక్రియ నే పర్యావరణ పునరుద్ధరణ అంటారు.

మనం ఈ భూ ప్రపంచాన్ని వివిధ రకాలుగా కాలుష్య భరితం చేస్తున్నాము. పుడమి ని పూర్వస్థితి కి చేర్చడానికి క్రింది కార్యక్రమాలు తోడ్పడతాయని భావిస్తున్నాను.

వాయు కాలుష్య నియంత్రణ కొరకు,

మనం నరికే చెట్ల కన్నా పెంచే చెట్లు ఎక్కువగా ఉండే టట్లు చూడాలి. మీకు ఆరుబయట స్థలం లభ్యం కాక పోతే గృహాల్లో మొక్కలు పెంచే ప్రయత్నం చెయ్యాలి. మొక్కలు నాటడం అనేది మన పండగ సంబరాల్లో భాగం కావాలి. శిలాజ ఇంధనాల వాడుక తగ్గించి ప్రత్యామ్నాయ ఇంధన వాడకం పెరగాలి. ఉదాహరణ కు విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలి. ఇంధనం వాడుక పై రేషన్ విధించాలి, అలాగే ఇంధన వాడుక అవసరాన్ని బట్టి ధర నిర్ధారణ జరగాలి. ఉదాహరణకు సాధారణ ప్రజా రవాణా కు ఉపయోగించే ఇంధనం తక్కువ ధరలో ఉండాలి, అదే విహార యాత్రలకు వాడే ఇంధనం ధర ఎక్కువ గా ఉండాలి. మనకు విధించిన లాక్డౌన్ లాగ వాహనాలకు, కర్మాగారాలకు కూడా కొంత సమయం లాక్డౌన్ క్రమం తప్పక విధించాలి .

అలాగే నీటి కాలుష్య నియంత్రణ కొరకు,

శుద్ధి చేయని వ్యర్థాలని నేరుగా నీటిలో కలవ కుండా చూడాలి. శుభ్రపరచడానికి వాడిన నీళ్లు అలా బయటకు వదిలేసే బదులు,మొక్కలకు చేరే ఏర్పాటు చేస్తే నీటి వృధాని అరికట్టిన వాళ్లము అవుతాము. కార్లను శుభ్రపరిచే నీరు భూమిలో ఇంకే తట్టు చూడాలి .ఇంజిన్ ఆయిల్ ని కాలువల్లో కలవ కుండా జాగర్తలు తీసుకోవాలి.








భూకాలుష్య నియంత్రణ

భూకాలుష్యానికి ప్రధాన కారణం సక్రమమైన వ్యర్థ నియంత్రణా పద్ధతులు పాటించక పోవటమే.

చెత్తను పారబోసే ముందు అందరూ ఈ నాలుగు అంశాలను గమనించండి, 1. వ్యర్థాలను తగ్గించగలమా 2. వ్యర్థ కారకాలను పునర్వినియోగించ గలమా 3. వ్యర్థ పదార్థాన్ని పుర్వినియోగ పదార్థంగా మార్చగలమా 4. పునరుద్ధరణ చేయగలమా.

పునరుత్పాదక శక్తి వనరుల వినియోగాయానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలి. సౌరశక్తి , వాయుశక్తి ,వర్షం , అలలు మరియు భూఉష్ణ మూలాలు ద్వారా ఉత్పన్న మయ్యే శక్తిని పెద్ద ఎత్తున వినియోగించాలి. కాలుష్య కారకమైన శిలాజ ఇంధనాల వాడుకను నిరుత్సాహ పరచాలి.

వాతా వరణ పరిరక్షణకు నావరకు నేను ఈ క్రింది ప్రతిజ్ఞలు చేసుకున్నాను .

1. పునర్వినియోగపరిచే వ్యర్థాలు మరియు పునర్వినియోగపరచలేని వ్యర్థాలు వేరు చేస్తాను.

2. నా జన్మ దినం నాడు మొక్క నాటే ప్రయత్నం చేస్తాను.

3. దగ్గర ప్రాంతాలకు నడిచి వెళ్లే ప్రయత్నం చేస్తాను.

4. అవసరం తీరిన వెంటనే విద్యుత్ దీపాలను ఆర్పివేస్తాను. వాడుక తీరిన వెంటనే యంత్రాలను ఆపివేస్తాను.

మన భూమిని పునఃస్థితి లోకి తేవటానికి మీరు కూడా నాలాగ ప్రతిజ్ఞ చేస్తారని భావిస్తాను. మనమంతా చేసిన ప్రతిజ్ఞ కు కట్టు బడదాము.






ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నా ప్రసంగాన్ని మీరంతా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను https://youtu.be/aKgBauWWDxk

*చి.సుజీవ్ రాయగడ చెన్నైలోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్నాడు. ఇతడు శ్రీ శ్రావణ్ రాయగడ మరియు శ్రీమతి యామినీ డొంకాడ దంపతుల కుమారుడు.*










# మన సంపదలు

## తిరిగిరాని సంప్రదాయం

పెద్దలకు "మహారాజశ్రీ" అనే పదం వాడేవారు.

పిన్నలకు "ప్రియమైన" లేక "చిరంజీవి" పదాలు వాడే వారు.

స్త్రీలకు పెద్దవాళ్ళైతే " లక్ష్మి సమానురాలగు" పదాలు వాడేవారు.

విధవలకు "గంగా భాగీరథీ సమానురాలగు" అనే పదాలు వాడేవారు.

ఆ రోజుల్లో పోస్టుకార్డులు ఎక్కువగా వాడేవారు.

ఉత్తరం యొక్క శరీర భాగంలో ఆరోగ్య సమాచారాలు, కష్టసుఖాలు, కుటుంబ సమస్యలు, బాంధవ్యాలకు అనుగుణంగా సంభోదించుకొంటూ, పెద్దలకు నమస్కారాలు, పిన్నలకు దీవెనలతో ముగిస్తుండేవారు.

ఆనాటి ఉత్తరాల్లో ప్రేమ, పెద్దరికం, చక్కని బాంధవ్యాలు కనిపించేవి.

వివాహాలు, అమ్మాయిల వోణీ ధారణ లాంటి శుభ సమాచారాలుంటే ఉత్తరానికి నలుమూలల పసుపు రాసి పంపిస్తుండేవారు.

చావులాంటి అశుభ వార్తలుంటే సిరా ఉత్తరానికి నలుమూలల మసి రాసి పంపిస్తుండేవారు. అలాంటి ఉత్తరాలు వస్తే చదివి బయటే చించి పడేస్తుండేవారు.

మామూలు ఉత్తరాలను ఒక తీగెకు గుచ్చి పదిలంగా ఉంచుతుండేవారు.

నేడు ఉత్తరాల సాంప్రదాయం పోయింది. భాషలో సంస్కారహీనత, పెద్దలంటే నిర్లక్షత, గౌరవ రహితం. చరవాణి ద్వారా అర్ధం కాని లఘు సందేశాలు పంపించి చేతులు దులిపేసుకుంటారు.

నమస్కరించే సంస్కారం పోయింది.

*- సదాశివుని లక్ష్మణ్ రావు*



## ప్రాణాయామం మరియు క్రియాయోగ



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

ప్రాణాయామం అంటే శ్వాస నియంత్రణ. శ్వాసను నియంత్రించడం యోగాలో కీలకమైన సాంకేతికత. శ్వాసని నియంత్రించడం ద్వారా యోగి వివిధ లక్ష్యాలను సాధించగలడు. వివిధ పరంపరలలో అనేక శ్వాస నియంత్రణ పద్ధతులు రకరకాలుగా బోధించబడుతున్నాయి. కానీ మనము అన్ని విభిన్న సాధ్యమైన సాంకేతికతలను అవలంబించవలసిన అవసరం లేదు. మోక్షం సాధించడమే ప్రధాన ఉద్దేశం, మరియు ప్రాణాయామం అష్టాంగయోగా యొక్క దశలలో ఒకటి.

శ్వాస అనేది ఉచ్ఛ్వాసము, విరామం, నిశ్వాసము, తరువాత విరామం కలిగి ఉంటుంది. ఉచ్ఛ్వాసాన్ని పూరకం అని, నిశ్వాసాన్ని రేచకం అని అంటారు. రేచక మరియు పూరక, మధ్య విరామంలో మీరు శ్వాస తీసుకోవడం ఆపే సమయాన్ని కుంభకం అంటారు. మీరు కుంభకం సమయంలో శ్వాసను పట్టుకునివుంటారు. మీరు ఊపిరితిత్తులను గాలితో నింపి, శ్వాసను పట్టుకొని ఉంటారు. అదేవిధంగా మీరు మొత్తం శ్వాసను విడుదల చేసిన తర్వాత, మీరు శ్వాసను పట్టుకొని ఉండాలి. శ్వాసని నియంత్రించే విషయం స్వర శాస్త్ర మంజరిలో వివరంగా చర్చించబడింది. ఇది యోగకుండలినీ ఉపనిషత్తులో కూడా వివరించబడింది.

దీర్ఘంగా శ్వాస తీసుకుంటే ఎక్కువ కాలం జీవించవచ్చని తెలియచెప్పబడింది. సాధన ద్వారా కుంభకాలను పెంచుకోవచ్చు. ప్రాణాయామం ఆచరించి, అందులో ప్రావీణ్యము సంపాదించాలి. ప్రాణాయామం చేస్తున్నప్పుడు శ్వాసపై దృష్టి కేంద్రీకరించాలి. ఇది మనస్సు యొక్క నిశ్శబ్దానికి దారి తీస్తుంది. క్రమంగా ఆలోచనలు ఆగిపోతాయి. ఆ నిశ్చలత సాధన ద్వారా మరింత లోతుగా మారుతుంది. మనసును నిశ్శబ్దం చేయడానికి, ఊపిరి పీల్చుకునేటప్పుడు 'సో' అని మరియు ఊపిరి వదిలేటప్పుడు 'హమ్' అని చెప్పడం ఊహించవచ్చు. 'సో హమ్' అంటే నేను అది. నేను అంతటా వ్యాపించి ఉన్న సార్వత్రిక చైతన్యాన్ని అని అర్ధము. అభ్యాస సమయంలో, నేను అంతటా వ్యాపించిన స్పృహతో ఒకడిని మరియు నేను, పరమాత్మ ఒక్కటే అనే భావనతో ఉంచుకొని కొనసాగించాలి. క్రియా యోగా అని పిలువబడే ఈ అభ్యాసం మహావతార్ బాబాజీ, లాహిరి మహాశయుడు, యుక్తేశ్వర్ గిరిజీ మరియు యోగానంద మొదలగు గురువుల పరంపర ద్వారా వ్యాపించింది. దీనిని ఆదిశంకరాచార్యులు స్వయంగా బోధించారని కూడా అంటారు.

ఊపిరి పీల్చేటప్పుడు మూలాధార చక్రం నుండి ఆజ్ఞా చక్రం వరకు గాలి నింపినట్లు ఊహించుకోవాలి మరియు ఊపిరి వదిలినప్పుడు ఆజ్ఞా చక్రం నుండి మూలధార వరకు గాలి ఖాళీ చేయబడుతుంది అని ఊహించుకోండి. ఈ విధంగా సాధన చేయడం ద్వారా యోగి ప్రాణాన్ని సుషుమ్నాలోకి తీసుకోగలడు, అది కుండలినిని మేల్కొల్పుతుంది. వాస్తవానికి సాధనకు ముందు ప్రవీణుడైన గురువు నుండి తప్పనిసరిగా దీక్ష తీసుకోవాలి. వచనాన్ని చదవి కేవలం సాధన చేయడము ద్వారా సాధకుడు చాలా దూరం అభివృద్ధి పొందకపోవచ్చు, కానీ అతని ప్రయత్నాలు నిజాయితీగా ఉంటే కనీసం అతని జీవితంలో తగిన గురువు కనిపించే దశకు చేరుకోవచ్చు. అభ్యాసములో క్రియా యోగానికి అనేక వైవిధ్యాలు ఉన్నాయిఅని తెలుసోకోవచ్చు, కానీ అతను ఉన్న పరంపరావిధానాలకు కట్టుబడి ఉండాలి.

# ఐక్యవేదిక విశేషాలు

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**సహ సంపాదకులు**



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372



ఆర్తి పట్నాయక్
83191 11213

**ప్రచురణ కర్త**




నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్తలు**



వందన ఆదివిష్ణు
80560 18566



దశమంతరావు శిల్ప

**కరెస్పాండెంట్లు**



నరేష్ దశమంత్రి
96405 67625



నరసింహారావు మంత్రి
87127 15448

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

### ఆన్‌లైన్ / సోషల్ మీడియా బృందం



భరత్ వికాస్



యజ్ఞ వివేక్

### ఇతర ఐక్యవేదిక సభ్యులు, శ్రేయోభిలాషులు



నరేష్ దశమంత్రి



సురేష్ డబ్బీరు



బాలగంగాధర్ మంత్రి



మహేశ్వర్ నాగమంత్రి



శ్రీనివాస లంబూరు



రాజేష్ అంపోలం



అనంత ప్రసాద్ డొంకాడ



"కవి" మూర్తి



నారాయణరావు మోటూరి



శ్రవణ్ రాయగడ



సత్యారావు బలివాడ



గౌరీప్రసాద్ కరకవలస

శిష్టకరణం లేఖ
శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

## పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.